https://epaper.dksaardyamlochaatimpu.com

E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737

డీకే సారధ్యంలో చాటింపు

తెలంగాణ దిన పత్రిక

హైదరాబాద్ సంపుటి : 18 సంచిక : 9 ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ శనివారం,అక్టోబర్,3, 2026 పేజీలు : 8 వెల : రూ.1/-



గాంధీకి వ్యతిరేకంగా ఉన్న
గాడ్సే భావజాలాన్ని తిప్పికొట్టాలి

- గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి- గాడ్సే భావజాలాన్ని ప్రతిఒక్కరూ తిప్పికొట్టాలని పిలుపు- గాంధీ ఆశయాల స్ఫూర్తితోనే తమ ప్రజా ప్రభుత్వం పాలన- అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా స్కూళ్ల ఏర్పాటు- వివక్ష లేని సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టీకరణ



హైదరాబాద్,అక్టోబర్,02:గాంధీ జయంతిని పురస్కరించుకుని జాతిపిత మహాత్మా గాంధీకి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఘన నివాళులర్పించారు. గాంధీజీ ఆశయాల స్ఫూర్తితోనే రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, వివక్ష లేని సమాజ నిర్మాణమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. గాడ్సే భావజాలాన్ని వ్యాప్తి చేస్తూ, స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రను వక్రీకరించేందుకు జరుగుతున్న ప్రయత్నాలను ప్రతి ఒక్కరూ ఐక్యంగా తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఆయన శ్రద్ధాంజలి ఘటించారు. సత్యం, అహింస, శాంతి మార్గాల ద్వారా దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించేలా చేసిన గాంధీజీ ఆశయాలు సదా స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గాంధీజీ చూపిన మార్గంలోనే తమ ప్రభుత్వం పయనిస్తోందని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా విద్యార్థులందరికీ అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యను అందించాలనే ఉద్దేశంతో ‘యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల’ను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. వివక్షకు తావులేని సమసమాజ నిర్మాణమే ప్రజా పాలన అంతిమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

మోదీని ‘మీరు నా ఆరాధ్య దైవం’
అంటూ స్మిత్ భావోద్వేగం

ఫ్లైదుబాయ్ హీరో పైలట్ స్మిత్ మచ్చర్‌కు ఫోన్ చేసిన ప్రధాని మోదీ
స్మిత్ ధైర్యసాహసాలను కొనియాడి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష
ప్రధాని మోదీయే తన అతిపెద్ద ఆదర్శమంటూ భావోద్వేగానికి లోనైన స్మిత్
దాడి సమయంలో హనుమాన్ చాలీసా పఠించానని ప్రధానికి వివరించిన పైలట్
వైద్య సహాయంతో పాటు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చిన ప్రధాని



న్యూఢిల్లీ,అక్టోబర్,02:విమానంలో తోటి పైలట్ దాడిని ఎదుర్కొని, 174 మందికి పైగా ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన ఫ్లైదుబాయ్ విమాన కెప్టెన్ స్మిత్ మచ్చర్‌తో భారత ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ఫోన్‌లో మాట్లాడారు. ప్రస్తుతం యూఏఈలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న స్మిత్ యోగక్షేమాలను ప్రధాని అడిగి తెలుసుకున్నారు. ఆయన ధైర్యసాహసాలను కొనియాడుతూ, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రధాని నుంచి ఫోన్ కాల్ రావడంతో స్మిత్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తనకు అతిపెద్ద ఆరాధ్య దైవం, ఆదర్శప్రాయుడు ప్రధాని మోదీయేనని, ఆయనతో మాట్లాడే అవకాశం వస్తుందని కలలో కూడా ఊహించలేదని ఆనందం వ్యక్తం చేశారు. దుబాయ్ నుంచి టెల్ అవీవ్‌కు వెళ్తున్న ఫ్లైదుబాయ్ విమానంలో ఈ ఘటన చోటుచేసుకుంది. కాక్‌పిట్‌లో ఉన్న కెప్టెన్ స్మిత్ మచ్చర్‌పై తోటి పైలట్ కత్తితో దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడి కుప్పకూలినప్పటికీ, స్మిత్ అసామాన్యమైన ధైర్యాన్ని ప్రదర్శించారు. చివరి క్షణంలో కాక్‌పిట్ డోర్ లాచ్‌ను నొక్కి తలుపు తెరిచారు. దీంతో ప్రయాణికులు వెంటనే లోపలికి ప్రవేశించి, దాడి చేస్తున్న పైలట్‌ను అదుపులోకి తీసుకున్నారు. స్మిత్ సమయస్ఫూర్తి వల్ల 9/11 తరహా పెను ప్రమాదం తప్పిందని, 174 మందికి పైగా సురక్షితంగా బయటపడ్డారని ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రధానితో సంభాషణ సందర్భంగా స్మిత్ ఒక ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. తాను కష్ట సమయాల్లో ఉన్నప్పుడు హనుమాన్ చాలీసా పఠిస్తానని, విమానంలో దాడి జరిగినప్పుడు కూడా ప్రాణాలతో పోరాడుతూ హనుమాన్ చాలీసానే చదువుకున్నానని వివరించారు. అనంతరం ప్రధాని మోదీ, స్మిత్ తల్లి గీతా బెన్‌తో కూడా మాట్లాడారు. భగవద్గీత విలువలు, బోధనలతో కుమారుడిని పెంచినందుకు ఆమెను అభినందించారు. స్మిత్ త్వరగా కోలుకోవడానికి అవసరమైన వైద్య సహాయంతో పాటు అన్ని విధాలుగా కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రధాని మోదీ వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు.

హైదరాబాద్ నగరవాసులకు తీపి కబురు:
ఆర్టీసీ, మెట్రో ఉమ్మడి పాస్ ప్రారంభం



హైదరాబాద్,అక్టోబర్,02:హైదరాబాద్ మహానగరంలో రోజూ ప్రయాణించే లక్షలాది మంది ప్రయాణికులకు తెలంగాణ ప్రభుత్వం గొప్ప గుడ్ న్యూస్ చెప్పింది. నగరంలో ప్రజా రవాణాను మరింత సులభతరం చేస్తూ, సమయాభావం, ప్రయాణ ఇబ్బందులను తొలగించే లక్ష్యంతోఆర్టీసీ బస్సులు, మెట్రో రైళ్ల కోసం ప్రత్యేకంగా ‘కామన్ పాస్’ (ఉమ్మడి పాస్) విధానాన్ని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. శుక్రవారం ప్రజా భవన్‌లో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ నూతనపాస్ విధానాన్ని అధికారికంగా లాంచ్ చేశారు. ఉద్యోగాలు, వ్యాపారాలు, ఇతర పనుల నిమిత్తం రోజూ లక్షలా ది మంది నగరవాసులు ప్రయాణిస్తుంటారు. వీరిలో చాలామంది కొంత దూరం మెట్రోలో, మరికొంత దూరం సిటీ బస్సుల్లో ప్రయాణిం చాల్సి వస్తోంది. ప్రతిరోజూ రెండు చోట్ల వేర్వేరుగా టికెట్లు లేదా పాసులు తీసుకోవడం వల్ల సమయం వృథా అవ్వడంతో పాటు ప్రయా ణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని వెల్లడించారు. ఈ సమ స్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం ఈ ఉమ్మడి అందుబాటులోకి తెచ్చిందని డిప్యూటీ సీఎం తెలిపారు. గత ప్రభుత్వంలా తాము గొప్పలు చెప్పుకోమని, తాము చేసినవి, చేయగలిగిన పనులనే ప్రజలకు చెబుతామని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

ప్రధాని మోడీపై పుతిన్ ప్రశంసలు..
ఉక్రెయిన్ సంక్షోభంపై పుతిన్ కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ,అక్టోబర్,02:ఉక్రెయిన్ వివాదానికి శాంతియుత పరిష్కారం కోసం ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న ప్రయత్నాలను రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రశంసించారు. మోడీకి “చాలా మంచి ఆలోచనలు ఉన్నాయి” అని పేర్కొన్న పుతిన్, ఇరుపక్షాలకు ఆమోదయోగ్యమైన పరిష్కారాలను కనుగొనేందుకు ఆయన ఆసక్తి చూపుతున్నారని అన్నారు. రష్యా–భారత్ మధ్య మంచి, స్నేహపూర్వక సంబంధాలు ఉన్నప్పటికీ.. ప్రధాని మోడీ ప్రతి సందర్భంలోనూ ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న సంఘర్షణకు ముగింపు పలకాల్సిన అవసరాన్ని ప్రస్తావిస్తున్నారని పుతిన్ చెప్పారు. ఇరుపక్షాలకు ఆమోదయోగ్యమైన పరిష్కారాలను కనుగొనే దిశగా మోడీకి ఆసక్తి, మంచి ఆలోచనలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఉక్రెయిన్ వివాదం త్వరగా, శాంతియుతంగా ముగియాలని మోడీ కోరుతున్నందుకు రష్యా కృతజ్ఞతలు తెలుపుతోందని పుతిన్ అన్నారు. ఉక్రెయిన్ వివాదానికి శాంతియుత పరిష్కారం కోసం మోడీ చేస్తున్న ప్రయత్నాలను పుతిన్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. చర్చలు, దౌత్యం ద్వారా సమస్యకు పరిష్కారం కనుగొనే ప్రయత్నాలకు మోడీ మద్దతు ఇస్తున్నారని వ్యాఖ్యానించారు.

బిహార్‌లో విషాదం..
చెరువులో మునిగి నలుగురు బాలికలు మృతి



: బిహార్‌లో విషాదం జరిగింది. ఒక చెరువులో మునిగిన నలుగురు బాలికలు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన బిహార్, ఈస్ట్ చంపారన్ జిల్లా, ఇనర్వభార్ పంచాయత్ పరిధిలోని బంకాట్ గ్రామంలో శుక్రవారం జరిగింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్ని పహర్‌పూర్ పోలీస్ స్టేషన్ పోలీసులు వెల్లడించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం ఉదయం, బంకాట్ గ్రామానికి చెందిన ఐదుగురు బాలికలు స్థానిక చెరువుకు ఉదయం 9.30 గంటల సమయంలో స్నానం చేసేందుకు వెళ్లారు.ఐదుగురు బాలికలలో నలుగురు నీటిలోకి వెళ్లగా.. ఒక బాలిక ఒడ్డునే ఉండిపోయింది. లోపలికి వెళ్లిన బాలికలు లోతును అంచనా వేయలేకపోయారు. అలా ఇంకా నీటిలోకి వెళ్లి మునిగిపోయారు. కళ్లముందే నలుగురు మునిగిపోవడంతో అక్కడే ఉన్న బాలిక పక్కనే ఉన్న కొందరికి వెంటనే విషయం చెప్పింది. వెంటనే సమాచారం అందుకున్న గ్రామస్తులు, పోలీసులు అక్కడికి చేరుకుని బాలికల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. చెరువులో గల్లంతైన నలుగురు బాలికల మృతదేహాల్ని వెలికితీశారు. మృతుల్లో ఇద్దరు అక్కాచెల్లెలు కూడా ఉన్నారు. మృతులంతా 13 ఏళ్లలోపు బాలికలే.వారి వివరాలివి. సోనావతి కుమారి (13), ఆమె చెల్లి పూల్వతి కుమారి (10), సోనాలి కుమారి (10), ప్రతిభా కుమారి (12). వీరి మృతదేహాల్ని పోలీసులు స్థానిక మోతిమరి సర్దార్ ఆస్పత్రికి పోస్టుమార్టం కోసం తరలించారు. పిల్లలు ఇలా మరణించడంతో వారి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. పిల్లలు ఎలా మరణించారో పోస్టుమార్టం రిపోర్టు తర్వాత వెల్లడవుతుందని పోలీసులు తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి సాయం అందిస్తామని జిల్లా మెజిస్ట్రేట్ సౌరభ్ సుమన్ ప్రకటించారు.

జంతర్ మంతర్ వద్ద నిరసన..
ఆప్ కీలక నేతల అరెస్ట్.. పోలీసుల అదుపులో వేలమంది



న్యూఢిల్లీ,అక్టోబర్,02: సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా కోరుతూ ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆమ్ ఆద్మీ పార్టీ, సీపీఐఎం, ఏఐఎస్ఏ సహా వివిధ పక్షాల నేతలు, యువత శుక్రవారం ఆందోళన జరిగింది. అయితే, ఈ ఆందోళనల సందర్భంగా దాదాపు 1100 మందికిపైగా కార్యకర్తలు, నేతలను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. వివిధ పక్షాలకు చెందిన కీలక నేతలను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆప్ కీలక నేతలు, ఢిల్లీ మాజీ సీఎం అతిషి, సౌరభ్ భరద్వాజ్, సంజీవ్ ఝా, సంజయ్ సింగ్, ఏఐఎస్ఏ ఉద్యమకారిని నేహా బోరా, సీపీఐఎం సీనియర్ లీడర్ బృందాకారత్ సహా పలువురు నేతల్ని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు.వివిధ విద్యార్థి సంఘాలకు చెందిన నేతలు కూడా ఉద్యమంలో పాల్గొనేందుకు వెళ్లగా వారిని కూడా అరెస్టు చేశారు. జంతర్ మంతర్ ప్రాంతానికి వెళ్లేందుకు అనేక చోట్ల రహదారుల్ని మూసివేశారు. అయినప్పటికీ వందల మంది అక్కడకు చేరుకున్నారు. వారిలో 1000 మందికి పైగా ఉద్యమకారుల్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు, ఉద్యమకారులకు మధ్య చెలరేగిన ఘర్షణల్లో 30 మందికిపైగా గాయపడ్డట్లు తెలుస్తోంది.

అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ
డిగ్రీ, పీజీ దరఖాస్తుల గడువు మళ్లీ పొడిగింపు..



హైదరాబాద్,అక్టోబర్,02:డా. బి. ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో వివిధ కోర్సుల ప్రవేశాల గడువును ఈ నెల 13వ తేదీ వరకు పొడిగించారు. విద్యార్థుల సౌలభ్యం కోసం అడ్మిషన్ల తేదీని పెంచుతూ యూనివర్సిటీ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ విద్యా సంవత్సరంలో డిగ్రీ, పీజీ, డిప్లొమా , ఇతర ఉన్నత చదువుల కోర్సుల్లో ప్రవేశాలు పొందాలనుకునే అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. బీఏ, బీకాం, బీఎస్సీతో పాటు పలు పీజీ కోర్సులకు కూడా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు.అలాగే ఈ విద్యా సంవత్సరం నుంచి యూనివర్సిటీ కొత్తగా కొన్ని పీజీ కోర్సులను కూడా అందుబాటులోకి తెచ్చింది. విద్యారంగం, కంప్యూటర్ సైన్స్, స్టాటిస్టిక్స్, డేటా సైన్స్, సోషల్ వర్క్ వంటి పలు ఆధునిక కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తున్నారు. వీటితో పాటు డిగ్రీ, పీజీ స్థాయిలలో ప్రత్యేకంగా ఆన్‌లైన్ కోర్సులను కూడా నిర్వహిస్తున్నారు. ఆసక్తి గల వారు ఆన్‌లైన్ ద్వారా అడ్మిషన్లు పొందవచ్చు. అర్హత, ఆసక్తి ఉన్న విద్యార్థులు యూనివర్సిటీ అధికారిక వెబ్‌సైట్ద్వారా తమ పేర్లను నమోదు చేసుకొని ఆన్‌లైన్‌లో దరఖాస్తు పూర్తి చేయాలి. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ముగిసిన తర్వాత, సంబంధిత ధ్రువపత్రాలతో ఎంపిక చేసుకున్న స్టడీ సెంటర్‌ను సంప్రదించి ప్రవేశ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులు సూచించారు. కోర్సులు, దరఖాస్తు విధానానికి సంబంధించిన పూర్తి వివరాలను వర్సిటీ వెబ్‌సైట్‌లో https://www.braouonline.in/ పరిశీలించవచ్చు.

మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం:
ఏడుగురు భక్తుల దుర్మరణం

ముంబయి,అక్టోబర్,02:మహారాష్ట్రలోని అమరావతి జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. దుర్గామాత విగ్రహంతో వెళ్తున్న భక్తుల టెంపోను వెనుక నుంచి వేగంగా వచ్చిన ఒక ట్రక్కు ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే మరణించగా, 18 మందికి పైగా గాయపడ్డారు. షేగావ్ నుంచి వార్ధాకు దుర్గాదేవి విగ్రహాన్ని తరలించేందుకు భక్తులు ఒక టెంపో పికప్‌లో ప్రయాణిస్తున్నారు. సమృద్ధి హైవేపై ధమన్‌గావ్ రైల్వే సమీపంలోని ఛానల్ 97 వద్దకు రాగానే ఈ ప్రమాదం జరిగింది. టెంపోకు వెనుక ట్రాలీ అమర్చి ఉండటం, వాహనం నెమ్మదిగా వెళ్తుండటంతో.. వెనుక నుంచి వేగంగా వచ్చిన ట్రక్కు డ్రైవర్ అదుపుతప్పి ఢీకొట్టాడు. ప్రమాద తీవ్రతకు టెంపో వెనుక భాగం, ట్రాలీ పూర్తిగా నుజ్జునుజ్జయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. క్షతగాత్రులను మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. గాయపడిన వారిలో 12 మందికి తీవ్ర గాయాలు కాగా, ఆరుగురికి స్వల్ప గాయాలైనట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, ప్రమాదానికి కారణమైన ట్రక్కు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి

-ఏళ్ల తరబడి ఒకే తరహా పనులను చేపట్టవద్దు... -నీటి సంరక్షణ,పారిశుధ్యం, ఉపాధి హామీ పనులపై ప్రజలకు అవగాహన కల్పించాలి... -నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రియాంక... -నీటి సంరక్షణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి... -వీబీజీ రామ్ జీ,ఉపాధి హామీ పథకాల పనులపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలి... -బాల్య వివాహ రహిత జాజాపూర్ గ్రామంగా తీర్మానం... -నారాయణపేట మండలం జాజపూర్ గ్రామంలో వికసిత్ గ్రామ పంచాయతీ ప్లాన్ (వీబీజీ రామ్ జీ)ప్రత్యేక గ్రామసభ...



నారాయణపేట,(డీకే చాటింపు): ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ప్రియాంక అన్నారు.మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామ జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో సర్పంచ్ సంగీత అధ్యక్షతన వికసిత్ గ్రామ పంచాయతీ ప్లాన్(వీబీజీ రామ్ జీ)ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రియాంక ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా పాఠశాల ఆవరణలోని మహాత్మా గాంధీ విగ్రహానికి,చిత్ర పటానికి సర్పంచ్ సంగీతతో కలిసి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామ సామాజిక చిత్రపటం(సోషల్ మ్యాప్), గ్రామంలోని వనరుల చిత్రపటాన్ని పరిశీలించారు. వీబీజీ రామ్ జీ పథకం ఇంజినీరింగ్ కన్సల్టెంట్ ఇన్‌చార్జి రాజు గ్రామంలోని వనరులు,శివారు ప్రాంతాలకు సంబంధించిన వివరాలను కలెక్టర్‌కు వివరించారు.ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామసభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి ప్రణాళికలో భాగంగా రూపొందించిన సోషల్ మ్యాప్,వనరుల మ్యాప్ ద్వారా గ్రామంలో అందుబాటులో ఉన్న వనరులను గుర్తించి, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళిక రూపొందించుకోవచ్చన్నారు.ప్రతి గ్రామపంచాయతీలో ఏళ్ల తరబడి ఒకే తరహా పనులను చేపట్టకుండా, గ్రామ అవసరాలు, అందుబాటులో ఉన్న వనరులు,భవిష్యత్ అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు.

నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

నీటి సంరక్షణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు ప్రతి కుటుంబం,ప్రతి వ్యక్తి బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు.ఇంటికి వచ్చే వర్షపు నీటిని సంరక్షించడం,నీటిని పొదుపుగా వినియోగించడం వంటి చర్యలను ప్రజలు అలవర్చుకోవాలన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమన్నారు.తడి,పొడి చెత్తతో పాటు ఇతర వ్యర్థాలను నిబంధనల ప్రకారం వేరు చేసి,సక్రమంగా నిర్వహించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.పరిశుభ్రత కేవలం ప్రభుత్వ బాధ్యత కాదని, ప్రతి ఇంటి నుంచే ప్రారంభం కావాల్సిన సామాజిక బాధ్యత అని తెలిపారు.

ఉపాధి హామీ పనులపై ప్రజలకు అవగాహన కల్పించాలి

వీబీజీ రామ్ జీ,ఉపాధి హామీ పథకాల కింద గ్రామంలో చేపట్టగల పనులపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామపంచాయతీ అధికారులు,సిబ్బందికి మాత్రమే సమాచారం పరిమితం కాకుండా, గ్రామంలోని ప్రతి కుటుంబానికి పథకాల ద్వారా చేపట్టగల పనులపై వివరాలు తెలియజేయాలన్నారు.నీటి సంరక్షణ,గ్రామ మౌలిక వసతులు,అవసరమైన భవనాలు,రహదారులు తదితర అభివృద్ధి పనులను ప్రభుత్వ పథకాల ద్వారా ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు.అవసరమైన కూలీలను సమీకరించి ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాభివృద్ధికి దోహదపడేలా చర్యలు తీసుకోవాలన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు గ్రామాలే ముందుండా

ప్రతి గ్రామపంచాయతీని బాల్య వివాహాల రహిత గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా సమష్టిగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. బాల్య వివాహాల నివారణలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు,యువత కీలక పాత్ర పోషించాలన్నారు.



18 ఏళ్లు నిండని బాలికలకు వివాహం చేయడం చట్టవిరుద్ధమని,బాల్య వివాహాల వల్ల బాలికల భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడుతుందన్నారు. గ్రామంలో ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్లు సమాచారం అందితే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు.బాల్య వివాహాలను అడ్డుకునేందుకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.జాజాపూర్ గ్రామం ఇప్పటికే పాఠశాల నిర్వహణ, పరిశుభ్రత,విద్యా ఫలితాలు, ఎఫ్ఎల్ఎన్ తదితర అంశాల్లో ముందంజలో ఉందని కలెక్టర్ ప్రశంసించారు.ఇదే స్ఫూర్తితో నీటి సంరక్షణ,గ్రామాభివృద్ధి, బాల్య వివాహాల నిర్మూలనలోనూ జాజాపూర్ గ్రామం ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.గ్రామసభను సమర్థవంతంగా నిర్వహించిన సర్పంచ్,గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజలు,సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అభినందించారు.అనంతరం నీటి సంరక్షణ,స్వచ్ఛత, బాల్య వివాహాల నివారణపై సామూహిక ప్రతిజ్ఞ చేశారు. జాజాపూర్ గ్రామాన్ని బాల్య వివాహ రహిత గ్రామంగా ప్రకటిస్తూ గ్రామసభలో తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కాంత్ కుమార్,డీఆర్‌డీఓ వెంకట్ రాములు,డీడబ్ల్యూఓ రాజేందర్ గౌడ్,సెంట్రల్ గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్/జిల్లా నోడల్ అధికారి యాదయ్య, ఎంపీఓ బాలాజీ,ఉపసర్పంచ్ లక్ష్మణ్,వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు,సంబంధిత శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్మూర్ లో మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబాగౌడ్



ఆర్మూర్ విలేకరి సెప్టెంబర్ 2 (డికే ఎఫ్ట్రఫ్అఎజూబ)....ఆర్మూర్ పట్టణ కేంద్రంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా క్రికెట్ కూడలి వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబాగౌడ్ డి సి సి ఉపాధ్యక్షుడు ఏం వెంకట్రామ్ రెడ్డి కౌన్సిలర్లు బండారి ప్రసాద్ కొడిమలా మల్లయ్య భరత్ గ్యాస్ సుమన్ బోగాడమిడి సుమన్ కాంగ్రెస్ నాయకులు అజ్జు చిట్టీరెడ్డి పయో బాయ్ ఎస్ కే బబ్లు బాలిరెడ్డి మోసిన్ మాజీ కౌన్సిలర్ కాశీరం సాయి బి ప్రసాద్ నయీమ్ తదితరులు పాల్గొన్నారు

బెల్లంపల్లి లో గుంటూరు వాసి మృతి...



బెల్లంపల్లి (డీకే చాటింపు)పట్టణంలోని అంబేద్కర్ భవన్ ఏరియాలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని గుంటూరు ప్రాంతానికి చెందిన కొండల్ అనే వ్యక్తి మృతి చెందారు.కాగా కొండల్ గుంటూరు నుండి కొన్ని సంవత్సరాల క్రితమే బెల్లంపల్లి కీ వచ్చి జీవనోపాధి పండుతున్నారు.అంబేద్కర్ భవన్ స్థలం ముందు మృతి చెందడం తో కొంతమంది పోలీసులకు సమాచారం ఇవ్వడంతో, వారి వచ్చి మృతదేహాన్ని ఆసుపత్రి కీ తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

- టీయూడబ్ల్యూజ్జ (ఐజేయూ) ఆధ్వర్యంలో జర్నలిస్టుల డిమాండ్స్ డే - ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, మీడియా కమిషన్ ఏర్పాటుకై డిమాండ్ - జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజుకు వినతి

హనుమకొండ :(డి కె చాటింపు)జర్నలిస్టుల హక్కులు, భద్రత, సంక్షేమానికి సంబంధించిన దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఐజేయూ అనుబంధ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజ్జ) హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం డిమాండ్ల దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా గాంధీ జయంతిని పురస్కరించుకుని పబ్లిక్ గార్డెన్‌లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి జర్నలిస్టులు నిరసన తెలిపారు. బ్యానర్ పట్టుకుని సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలదండలు వేసి పూలు సమర్పించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయికి అందజేశారు. అలాగే వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజులను కలిసి సమస్యలను వివరించి వినతిపత్రాలు అందజేశారు. దేశంలో మారుతున్న మీడియా రంగ పరిస్థితులను సమగ్రంగా సమీక్షించి విధానపరమైన సిఫార్సులు చేసేందుకు కొత్త మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. మీడియా సిబ్బంది, వార్తా సంస్థల భద్రతకు ప్రత్యేక కేంద్ర చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు.కొత్త కార్మిక చట్టాల్లో విలీనమైన 1955, 1958 నాటి వర్కింగ్ జర్నలిస్టుల ప్రత్యేక చట్టాల ద్వారా గతంలో కల్పించిన హక్కులు, ఉద్యోగ భద్రత, పని గంటలు, వివాద పరిష్కార విధానాలు, సేవల విరమణకు సంబంధించిన రక్షణలను పునరుద్ధరించాలని కోరారు. ప్రింట్, ప్రసార, డిజిటల్ మీడియా ఉద్యోగులకు వర్తించేలా కొత్త వేతన బోర్డును వెంటనే ఏర్పాటు చేసి ద్రవ్యోల్బణానికి అనుగుణంగా వేతనాలను సిఫార్సు చేయాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు వైద్య సదుపాయాలను వెంటనే పునరుద్ధరించాలని కోరారు. స్వేచ్ఛాయుతమైన, ఆర్థికంగా భద్రమైన మీడియా వ్యవస్థ ప్రజా స్వామ్యానికి ఎంతో అవసరమని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రభుత్వం త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే ఐజేయూ చేస్తున్న ఆందోళనను గమనించి 143 యూనియన్ నాయకులు కూడా పోస్ట్ కార్డుల పేరుతో కొత్త నాటకానికి తెరలేపిందని, బీఆర్ఎస్ అధికారంలో ఉన్న గడిచిన పదేళ్ళు కేసిఆర్ మోచేతి నీళ్లు తాగి నేడు జర్నలిస్టులకు నీతులు చెబుతుండడం సిగ్గు చేటని అన్నారు. నిత్యం పాలాభిషేకాలతో కాలం గడిపి ఏనాడూ జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోని అలాంటి వారిని జర్నలిస్టులు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు.



ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గడ్డం కేశవమూర్తి, ఊటుకూరు సాయిరామ్, రాష్ట్ర హౌసింగ్ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, నేషనల్ కౌన్సిల్ సభ్యులు పీవీ మదన్ మోహన్, గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకణాల సంతోష్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, జిల్లా కోశాధికారి పొడిశెట్టి విష్ణువర్ధన్, ప్రెస్ క్లబ్ కోశాధికారి బోల్ల అమర్, నాయకులు నల్లాల బుచ్చిరెడ్డి, ఎం. రాజేంద్ర ప్రసాద్,జిల్లా కార్యవర్గం విజయ్ భాస్కర్, గన్ను సంతోష్ కుమార్, ఉస్మాన్ పాషా, ఎం.ఏ.వాజీద్, దండు మోహన్, ఏ. కొమ్మాలు, బిక్షపతి యాదవ్, నయీమ్ పాషా, బొజ్జం చొక్కారావు,కత్తి రాజు, రమేష్,ముదిగిరి ఓదెలు, ప్రమోద్, అల్లే రామారావు, ప్రదీప్, బి. శ్రీహరి రాజు, శాగంటి శ్రీనివాస్, పి. కిషోర్, కుక్కల రాజు,శోభన్ బాబు, వంగ రమేష్,గోలి రవి, సిద్దోజు రాకేష్, మోయిన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు మరియు హెల్త్ కార్డుల పునరుద్ధరణపై పోస్ట్ కార్డులో ఉద్యమం



నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 02 (డీకే చాటింపు):రాష్ట్రంలో జర్నలిస్టు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరుతూ శుక్రవారం పోస్ట్ కార్డుల ఉద్యమం ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టు సమస్యలు అదేవిధంగా హెల్త్ కార్డు ల పునరుద్ధరణ క్యాష్ లెస్ చికిత్స అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ టీయుడబ్ల్యూజె హెచ్ 143 నిజామాబాద్ జిల్లా కన్వీనర్ కులకర్ణి రజినీకాంత్ కో కన్వీనర్ నాసం మోహన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డులు పంపారు. ఈ హెచ్ ఎస్ కాకుండా ఈ జె హెచ్ ఎస్ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సభ్యులు బాల్ కుమార్ ,ఆనంద్ ,రాజేష్ ,కర్క రమేష్ ,విజయ్ కుమార్ ఆంజనేయులు, సందీప్ తదితర సభ్యులు పాల్గొన్నారు.



నిజామాబాద్ నగరంలో జర్నలిస్ట్ ల ర్యాలీ ,గాంధీచౌక్లోని మహాత్మునికి వినతి

దేవాలయంపై దాడి ఘటనపై బీజేపీ ఆగ్రహం

- నిరసనలో పాల్గొన్న బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డిని ముసారాంబాగ్ పోలీస్ స్టేషన్‌కు తరలించిన పోలీసులు

ఎల్బీనగర్, (డీకే చాటింపు)చైతన్యపురి డివిజన్ పరిధిలోని భవానీనగర్ కాలనీలో ఉన్న శ్రీ సంతోషిమాత దేవాలయంలో అమ్మవారికి పూజలు జరుగుతున్న సమయంలో ఒక వ్యక్తి కర్రలతో అమ్మవారి విగ్రహంపై దాడికి పాల్పడిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనను గడ్డిఅన్నారం డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్, బీజేపీ నాయకులు బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. దేవాలయంలో ఉన్న భక్తులు, స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో చైతన్యపురి పోలీసులు నిందితుడిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే దేవాలయంపై దాడి చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేయగా, నిందితుడికి మానసిక పరిస్థితి సరిగా లేదని పోలీసులు పేర్కొన్నట్లు నాయకులు తెలిపారు. ఈ ఘటనపై నామమాత్రంగా కేసు నమోదు చేయడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. దేవాలయంపై దాడి చేయడం భక్తుల మనోభావాలను దెబ్బతీసే చర్య అని, ఇలాంటి ఘటనలను పోలీసులు తేలికగా తీసుకోవడం సరికాదని అన్నారు. నిందితుడిపై సమగ్ర విచారణ జరిపి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, దేవాలయాలకు తగిన రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.పోలీసుల తీరును నిరసిస్తూ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి మరియు బీజేపీ నాయకులు, యువకులు దిల్‌సుఖ్‌నగర్ ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన చేపట్టారు. దేవాలయంపై దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకునే వరకు నిరసన కొనసాగిస్తామని స్పష్టం



చేశారు. ఈ క్రమంలో పోలీసులు నిరసనకారులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్లకు తరలించారు. బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డిని ముసారాంబాగ్ పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగింది .దేవాలయంపై దాడి ఘటనలో న్యాయం కోరుతూ నిరసన తెలిపిన వారిని పోలీసులు అరెస్టు చేయడం పట్ల బీజేపీ నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. హిందూ దేవాలయాలపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, భక్తుల మనోభావాలను గౌరవించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ బీజేపీ అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, చైతన్యపురి డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ నరసింహ గుప్తా, ముసారాంబాగ్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు రుద్రారపు శంకర్, కుల్దీప్, డివిజన్ అధ్యక్షులు దాసరి జయప్రకాష్, నవీన్ యాదవ్, సతీష్ చారీ, సందీప్, రఘునందన్ జోషి, టింకు, శశాంక్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



గాంధీ ఆశయాలే ప్రజాస్వామ్యానికి స్ఫూర్తి:





క్యాతన్ పల్లి (డీకే చాటింపు): మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా రామకృష్ణాపూర్ టాగూర్ స్టేడియం వద్ద గాంధీజీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ, సత్యం, అహింస, శాంతి, సోదరభావం, సమానత్వం కోసం మహాత్మా గాంధీ చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. భారతదేశం అనేక సంస్కృతులు, సంప్రదాయాలకు పుట్టినిల్లు అని, వివిధ మతాలు, కులాలు, భాషలతో విలసిల్లే సుసంపన్నమైన దేశమని పేర్కొన్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అన్నారు.అదేవిధంగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పేరుతో అర్హులైన ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా చూడాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్న ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి భారతీయుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా పారదర్శకంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంలో బీజేపీ ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కూతురు ప్రభాకర్, గుర్రం శ్రీనివాస్, దాముక శిరీష, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లె రాజు, యాకుబ్ అలీ, నాయకులుఎ ఏల్పుల సత్యనారాయణ, నక్క శ్రీనివాస్, బత్తుల శ్రీనివాస్, బొద్దుల ప్రేమ్ సాగర్, ఎర్రబెల్లి రాజేష్, గోపు రాజం, మేకల సురేందర్, కనకయ్య, బైర మల్లేశం, రామస్వామి, నాగుల రాజ్ కుమార్, ఇబ్రహీం, కాసర్ల ప్రకాష్, రామ్ సాయి, పైడాకుల శ్రీనివాస్, విజ్జగిరి శ్రీనివాస్, రాజన్న, మహిళా నాయకురాళ్ళు కొలిపాక దీప, దాసరి లక్ష్మి, శనిగారపు అనూష తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ జయంతి వేడుకల్లో ఎం వి జి గుప్తా

నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 02 (డీకే చాటింపు):మహాత్మా గాంధీ 157 వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం ఆర్మూర్లో ఏంవి జీ గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా జయంతి ఉత్సవాలను జరిపారు. ఈ సందర్భంగా జాతిపిత గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. సమాజ సేవలో గాంధీజీ చూపిన ప్రేమ ఆదరణ మరువలేనిదని అనగారిన వారికోసం చేసిన సేవలు ఈ సందర్భంగా గుర్తు చేశారు. మానవసేవే మాధవ సేవ అని స్వాతంత్ర సమరయోధులు త్యాగాలను అరుస్తూ సమాజాభివృద్ధిలో తన వంతు కృషి చేస్తున్నానని ఎంవిజి న్యూస్ ద్వారా ప్రజలను అప్రమత్తం చేస్తూ నట్లు మర్యాల వెంకటేశం గుప్త తెలిపారు. విలువలతో కూడిన వార్తలను



అందిస్తూ సమాజ శ్రేయస్సుకు జర్నలిస్టులు కట్టుబడి ఉండాలని కోరారు. యువత నవ సమాజ నిర్మాణ ంలో భాగస్వాములు కావాలని గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కొరకు పాటుపడాలని కోరారు. సత్యం, ధర్మం ,అహింస మార్గాల ద్వారా సమాజ మార్పుకు కృషి చేయాలని సూచించారు.

డీకే చాటింపు
తెలంగాణ దిన పత్రిక
శనివారం,అక్టోబర్,3, 2026

అన్ని వివక్షలనూ తొలగించేలా వుండాలి

ఉన్నత విద్యా సంస్థల్లో వివక్షను అరికట్టేందుకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యు.జి.సి) జనవరి 13న 'ఉన్నత విద్యా సంస్థల్లో సమానత్వ ప్రోత్సాహక నియమావళి-2026? (హెచ్.ఇ.ఐ.ఎస్) మార్గదర్శకాలు విడుదల చేసింది. దీని ప్రధాన ఉద్దేశం మతం, జాతి, లింగం, జన్మస్థలం, వైకల్యం ఆధారంగా వివక్ష లేకుండా చూడటం. ముఖ్యంగా ఆర్థిక, సామాజిక బలహీన వర్గాల పట్ల వివక్షను, కుల ఆధారిత వివక్షను నిలువరించడం దీని లక్ష్యం. వివక్షకు వ్యతిరేకంగా సుదీర్ఘ కాలం జరిగిన పోరాటాలవల్ల ఈ మార్గదర్శకాలు వెలువడ్డాయి. అంతేగాని, ఇవేవీ బహుమతిగా వచ్చి పడినవి కాదు. ఈ మార్గదర్శకాలు పెద్ద చర్చకే దారితీశాయి. ఉన్నత వర్గాలవారు తీవ్రంగా నష్టపోతారని కొందరు?' ఇప్పటికే 2012 మార్గదర్శకాల ద్వారా ఎస్సి, ఎస్టి సెల్స్ ఉన్నాయి. మరి ఈ నూతన నిబంధనలు ఎందుకని?' మరికొందరు వాదిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని బరేలీ సిటీ మేజిస్ట్రేట్ అధికారి అలంకార్ అగ్నిహోత్రి ఏకంగా తన పదవికే రాజీనామా చేశారు. పలు సవరణలు చేయాలని కొందరు కోరుతున్నారు. అసలు ఈ మార్గదర్శకాలు ఏం చెబుతున్నాయి? నిజంగా వీటి ద్వారా విద్యాసంస్థల్లో వివక్షను పోగొట్టగలమా? వీటి అమలు ఎలా ఉండబోతోంది? మరోవైపు సుప్రీంకోర్టులో ప్రజావ్యాజ్యం దాఖలైంది. వాదనలు విన్న కోర్టు స్టే విధించింది. దీనితో నూతన మార్గదర్శకాలలో ఎటువంటి మార్పులు జరుగుతాయనేది పెద్ద ప్రశ్నగానే మారింది. దేశంలో వివక్ష ఈ నాటిది కాదు. కులం పేరుతో, జాతి పేరుతో, లింగం పేరుతో వందల ఏళ్ళగా వివక్ష కొనసాగుతున్నది. వివక్ష కారణంగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారంటే నమ్మగలమా? కానీ ఇది అక్షర సత్యం. పుట్టుకనే ఒక "ఘోర ప్రమాదం"గా అభివర్ణించి వారిని ఆత్మహత్య చేసుకునే విధంగా పురికొల్పుతున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రోహిత్ వేములపై ఇటువంటి దారుణమే జరిగింది. ముంబై లోని బివైఎల్ నాయర్ హాస్పిటల్‌లో పి.జి వైద్య విద్యార్థిని పాయల్ తాడ్వి గిరిజన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అవడంతో తోటి డాక్టర్ల వేధింపులు భరించలేక బలవన్మరణానికి పాల్పడ్డారు. దర్శన్ సోలంకి కూడా బలవన్మరణానికి పాల్పడ్డారు. సోలంకి 2023 ఐఐటి బాంబేలో మొదటి సంవత్సరం బి.టెక్ విద్యార్థి. తన కులం తెలిసిన తర్వాత తోటి విద్యార్థుల ప్రవర్తనలో మార్పు వచ్చిందని, వివక్ష ఎదురవుతోందని కుటుంబ సభ్యులతో వాపోయిన కొద్దిరోజులకే ఆత్మహత్య చేసుకున్నారనే అంశాలకు కోర్టు విస్తుపోయింది. నూతన ఆలోచనలకు కేంద్రాలుగా ఉండాల్సిన విద్యాసంస్థలు కుల వివక్ష కారణంగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటం చేదు నిజం. ఇలాంటి కేసులపై కోర్టులు ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా యుజిసి మార్గదర్శకాలు తయారు చేసింది. కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారమే 2014 నుండి 2021 మధ్య కాలంలో ఐఐటిలు, ఐఐఎంలు వంటి ఉన్నత విద్యాసంస్థల్లో 122 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకోగా, వారిలో ఎస్సీ, ఎస్టీ, ఒబిసి సామాజిక వర్గాలకు చెందినవారే ఉన్నారు. యుజిసి గణాంకాల ప్రకారం ఈ దశాబ్ద కాలంలో కుల వివక్ష ఫిర్యాదులు 118 శాతం పెరిగాయి. విద్యార్థుల నమోదులో 14 శాతం ఎస్సి వర్గాల విద్యార్థులు ఉంటే, అధ్యాపక వృత్తి వచ్చేసరికి కేవలం 6 శాతానికి పడిపోతోందని అఖిల భారత ఉన్నత విద్యా సర్వే-2025 (ఎ.ఐ.ఎస్.హెచ్.ఇ) గణాంకాలు చెబుతున్నాయి. 2012 మార్గదర్శకాల ప్రకారం ఇప్పటికే అనేక కేంద్ర విశ్వవిద్యాలయాల్లో ఎస్సి, ఎస్టి సెల్స్, యాంటీ ర్యాగింగ్ కమిటీలు, అంతర్గత ఫిర్యాదుల కమిటీలు, గ్రీవెన్స్ పోర్టళ్లు ఉన్నాయి. అయినప్పటికీ ఇన్ని వందల మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారంటే వాటి అమలు అసంబద్ధంగా ఉండమే ఇందుకు ప్రధాన కారణం. యూనివర్సిటీలు, కాలేజీల్లో వెనుకబడిన వర్గాల విద్యార్థులకు అండగా ఉండటమే ఈ నిబంధనల ప్రధాన ఉద్దేశమని ఇప్పటికే యుజిసి స్పష్టం చేసింది. అయితే దీని ప్రకారం దేశంలోని ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలలో 'ఈక్వల్ ఆపర్చునిటీ సెంటర్' (ఇ.ఒ.సి) ఏర్పాటు చేయడం తప్పనిసరి. వివక్షపై ఫిర్యాదులకు 24 గంటల హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలి. విచారణ గడువు లోపల ముగించాలి. దోషులుగా తేలితే శిక్షలు కఠినంగా అమలు చేయాలి. అవసరమైతే సంస్థలకు గుర్తింపు రద్దు చేయాలి. లేదా నిధులను ఆపేయాలి. దీనిలో ముఖ్యమైనది ఈ సెంటర్లలో ఎస్సీ, ఎస్టీ, ఒబిసి, మహిళలు, వికలాంగులకు ప్రాతినిధ్యం ఉంటుంది. 2012 నాటి నిబంధనల మాదిరిగా కాకుండా?నూతన నిబంధనలను ప్రజాస్వామ్యబద్ధంగా అమలు చేయాలి. ఐఐటి, ఐఐఎం, ఎయిమ్స్ లాంటి ఉన్నత విద్యాసంస్థల్లో అమలు జరిగేలా అవసరమైన మార్పులు చేయాలి. ఈక్విటీ ఆపర్చునిటీ సెల్స్ విభాగాలు వర్సిటీల వైస్ ఛాన్సలర్ల అధీనంలో కాకుండా?నిష్పాక్షిక ప్రతినిధులతో ఉండాల్సిన అవసరం ఉంది. విశ్వవిద్యాలయ పరిపాలనతో సంబంధం లేని ఎస్సి, ఎస్టి, ఓబిసి ప్రతినిధులు మెజారిటీగా ఉండే ఒక స్వతంత్ర చట్టబద్ధమైన కమిటీ ఉండాలి.



ప్రగతిశీల ఆలోచనాపరుడు సురేంద్రనాథ్ బెనర్జీ



సర్ సురేంద్రనాథ్ బెనర్జీ (1848 నవంబరు 10 -1925 ఆగస్టు) బ్రిటిష్ రాజ్ కాలంలో భారత రాజకీయ నాయకులలో ఒకడు. తొలి భారతీయ రాజకీయ సంస్థలలో ఒకటైన ఇండియన్ నేషనల్ అసోసియేషన్‌ను స్థాపించాడు. దీని ద్వారా ఆనందమోహన్ బోస్‌తో కలిసి 1883, 1885 లలో ఇండియన్ నేషనల్ కాన్ఫరెన్స్ రెండు సెషన్లకు నాయకత్వం వహించాడు. బెనర్జీ తరువాత ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడిగా మారారు. కాంగ్రెస్ మాదిరిగా కాకుండా మోంటాగు-చెల్మ్స్‌ఫోర్డ్ సంస్కరణలను స్వాగతించాడు. చాలా మంది ఉదారవాద నాయకులతో అతను కాంగ్రెస్ నుండి నిష్క్రమించి, 1919 లో ఇండియన్ నేషనల్ లిబరేషన్ ఫెడరేషన్ అనే కొత్త సంస్థను స్థాపించాడు. అతను ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ వ్యవస్థాపక సభ్యులలో ఒకడు. సురేంద్రనాథ్ బెనర్జీ బెంగాల్ ప్రావిన్స్ లోని కలకత్తా (కోల్‌కతా) లో బెంగాలీ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. అతని తండి దుర్గా చరణ్ బెనర్జీ వైద్యుడు, ఉదారవాద, ప్రగతిశీల ఆలోచనలు గలవాడు అతని తండ్రి అతనిపై తీవ్ర ప్రభావం చూపాడు. కలకత్తా విశ్వవిద్యాలయం నుండి పట్టా పొందిన తరువాత, అతను 1868 లో రోమేష్ చుందర్ దత్, బిహారీ లాల్ గుప్తాతో కలిసి ఇండియన్ సివిల్ సర్వీస్ పరీక్షలను రాయడానికి ఇంగ్లాండ్ వెళ్ళాడు. అతను 1869 లో పోటీ పరీక్షలో నెగ్గినప్పటికీ, అతను తన వయస్సును తప్పుగా చూపించాడనే వాదనతో అతనిని నిషేధించారు. బెనర్జీ 1871 లో మళ్లీ పరీక్షను రాసి విజయం పొంది సిల్‌హెట్‌లో అసిస్టెంట్ మేజిస్ట్రేట్‌గా నియామకం పొందాడు. బెనర్జీ లండన్‌లోని యూనివర్శిటీ కాలేజీలో తరగతులకు కూడా హాజరయ్యాడు. అతను 1871 లో చివరి పరీక్షలు రాసి 1871 ఆగస్టులో భారత దేశానికి తిరిగి వచ్చాడు. 1874 లో, బెనర్జీ లండన్ తిరిగి వచ్చి మిడిల్ టెంపుల్ లో విద్యార్థి అయ్యాడు. బ్రిటీష్ వారి పట్ల విసుగు చెంది భారతదేశానికి తిరిగి వచ్చాడు. అతను ఇంగ్లాండ్‌లో ఉన్న సమయంలో (1874?1875), ఎడ్మండ్ బుర్కే, ఇతర ఉదార తత్వవేత్తల రచనలను అధ్యయనం చేశాడు. ఈ రచనలు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా చేసిన నిరసనలలో అతనికి మార్గనిర్దేశం చేశాయి. అతన్ని ఇండియన్ బుర్కే అని పిలిచేవారు. 1882 లో అతను స్థాపించిన రిప్పన్ కాలేజీ (ఇప్పుడు సురేంద్రనాథ్ కాలేజీ)లో ఇంగ్లీష్ ప్రొఫెసర్ అయ్యాడు. అతను జాతీయవాద, ఉదారవాద రాజకీయ అంశాలతో పాటు భారతీయ చరిత్రపై బహిరంగ ప్రసంగాలు చేయడం ప్రారంభించాడు. అతను జూలై 26, 1876 న ఆనందమోహన్ బోస్‌తో కలిసి తొలి భారతీయ రాజకీయ సంస్థలలో ఒకటైన ఇండియన్ నేషనల్ అసోసియేషన్‌ను స్థాపించాడు. 1878 లో భారతీయ ప్రజలను బోధించడానికి జరిగిన సమావేశంలో ఆయన ఇలా అన్నాడు, "హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు, పరేసీల మధ్య శాంతి, సద్భావనల గొప్ప సిద్ధాంతం, మన దేశ ప్రగతి అన్ని వర్గాల మధ్య. "ఏకత్వం" అనే పదాన్ని అందులో మెరిసే బంగారం అక్షరాలు చెక్కనివ్వండి... మా మధ్య మత భేదం ఉండవచ్చు, సామాజిక వ్యత్యాసం ఉండవచ్చు. కానీ మనమందరం కలుసుకునే ఒక సాధారణ వేదిక ఉంది. ఇది మన దేశ సంక్షేమం వేదిక ". ఐసిఎస్ పరీక్షలకు హాజరయ్యే భారతీయ విద్యార్థులకు వయోపరిమితి సమస్యను పరిష్కరించడానికి అతను ఈ సంస్థను ఉపయో గించాడు. భారతదేశంలో బ్రిటీష్ అధికారులు దేశవ్యాప్తంగా ప్రసంగాల ద్వారా చేసిన జాతి వివక్షను ఆయన ఖండించాడు. ఇది తనను బాగా ప్రాచుర్యం పొందేట్లు చేసింది. 1879 లో, అతను ది బెంగాలీ అనే వార్తాపత్రికను స్థాపించాడు. 1883 లో, తన వార్తా పత్రికలో వ్యాఖ్యలను ప్రచురించినందుకు బెనర్జీని అరెస్టు చేసినప్పుడు, కోర్టు ధిక్కారంలో బెంగాల్ అంతటా, ఆగ్రా, ఫైజాబాద్, అమృత్‌సర్, లాహోర్, పూణే లలో హర్తాళ్ళు, నిరసనలు చెలరేగాయి. భారత జాతీయ కాంగ్రెస్ గణనీయంగా విస్తరించింది. కలకత్తాలో జరిగిన వార్షిక సమావేశానికి భారత దేశం నలుమూలల నుండి వందలాది మంది ప్రతినిధులు వచ్చారు. 1885 లో బొంబాయిలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ స్థాపించిన తరువాత, బెనర్జీ 1886 లో వారి సాధారణ లక్ష్యాలు, సభ్యత్వాల కారణంగా తన సంస్థను అందులో విలీనం చేశాడు. 1895 లో పూనాలో, 1902 లో అహ్మదాబాద్‌లో కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. 1905 లో బెంగాల్ ప్రావిన్స్ విభజనను నిరసించిన ప్రజా నాయకులలో సురేంద్రనాథ్ ఒకడు. బెనర్జీ ఈ ఉద్యమంలో ముందంజలో ఉన్నాడు. బెంగాల్, భారతదేశం అంతటా నిరసనలు జరిగి, విస్తృతమైన ప్రజా మద్దతును పొందాడు. ఇది చివరికి 1912 లో బెంగాల్ విభజనను తిప్పికొట్టడానికి బ్రిటిష్ వారిని బలవంతం చేసింది. భారత నాయకులైన గోపాల్ కృష్ణ గోఖలే, సరోజిని నాయుడులకు బెనర్జీ పోషకునిగా మారారు. మితవాద కాంగ్రెస్ సీనియర్ - మోస్ట్ నాయకులలో బెనర్జీ కూడా ఒకడు. విప్లవం, రాజకీయ స్వాతంత్ర్యాన్ని సమర్థించిన వారు బాలగంగాధర్ తిలక్ నేతృత్వంలో 1906 లో పార్టీని వీడారు. స్వదేశీ ఉద్యమంలో బెనర్జీ ఒక ముఖ్యమైన వ్యక్తిగా విదేశీ ఉత్పత్తులకు వ్యతిరేకంగా భారత దేశంలో తయారైన వస్తువులను సమర్థించాడు. 1909 లో మోర్లే-మింటో సంస్కరణలకు బెనర్జీ మద్దతు ఇచ్చాడు. మహాత్మా గాంధీ ప్రతిపాదించిన శాసనోల్లంఘన ఉద్యమం ప్రతిపాదిత పద్ధతిని బెనర్జీ విమర్శించాడు. మాంటెగ్ చెమ్స్ ఫర్డ్ సంస్కరణలను అంగీకరించడానికి సురేంద్రనాథ్ బెనర్జీ అనుకూలంగా ఉన్నాడు. కొందరు కాంగ్రెస్‌ను విడిచిపెట్టి ఇండియన్ లిబరేషన్ ఫెడరేషన్‌ను స్థాపించారు. వారిని ఉదారవాదులు అని పిలుస్తారు. ఆ తరువాత వారు భారత జాతీయ ఉద్యమంలో తమ సాంగత్యాన్ని కోల్పోయారు. బెంగాల్ ప్రభుత్వంలో మంత్రి పదవిని అంగీకరించడం అతనికి జాతీయవాదుల, ప్రజలకు కోపాన్ని కలిగించింది. అతను 1921లో సంస్కరించబడిన శాసనమండలికి ఎన్నుకోబడ్డాడు. అదే సంవత్సరంలో నైట్ , 1921 నుండి 1924 వరకు స్థానిక స్వపరిపాలన మంత్రిగా పదవిలో ఉన్నాడు. 1923 లో ఎన్నికలలో అతని ఓటమి అతని రాజకీయ జీవితాన్ని ముగించింది. కాగా 1923 లో బెంగాల్ శాసనసభ ఎన్నికలలో స్వరాజ్య పార్టీ అభ్యర్థి బిధన్ చంద్రరాయ్ చేతిలో ఓడిపోయాడు. బ్రిటీష్ సామ్రాజ్యానికి రాజకీయ మద్దతు ఇచ్చినందుకు అతను నైట్ అయ్యాడు. బెనర్జీ బెంగాల్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేస్తున్నప్పుడు కలకత్తా మునిసిపల్ కార్పొరేషన్‌ను మరింత ప్రజాస్వామ్య సంస్థగా మార్చాడు. ఆయన 1925 లో ప్రచురించబడిన ఎ నేషన్ ఇన్ మేకింగ్ ద్వారా విస్తృతంగా ప్రశంసలు అందుకున్నాడు. సురేంద్రనాథ్ 6 ఆగస్టు 1925 న బరాక్‌పూర్‌లో మరణించాడు. భారత రాజకీయాల అధికారీకరణకు మొదటిగా బాటవేసిన నేతగా -భారత రాజకీ యాల మార్గదర్శకునిగా బాగా గుర్తుంచుకో బడుతున్నాడు. బ్రిటీషువారు ఆయన చివరి సంవత్సరాలలో "సరెండర్ నాట్" బెనర్జీగా గౌరవించారు.

ఇరాన్ పాచిక.. హార్ముజ్!

మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలు ప్రస్తుతానికి విడిపోయినట్లు కనిపిస్తున్నా, తెర వెనుక ఒక భారీ ఆర్థిక యుద్ధం మొదలైంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్ మధ్య కుదిరిన 'రెండు వారాల' తాత్కాలిక విరామం ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. అయితే, ఈ విరామం వెనుక ఇరాన్ వేసిన 'హార్ముజ్ టోల్' పాచిక ఇప్పుడు అంతర్జాతీయ చర్చకు దారితీస్తోంది. ఎందుకంటే మార్చి మధ్య వారంలోనే ఇరాన్ విదేశాంగ మంత్రి అరాగ్చీ హార్ముజ్ టోల్ ప్రతిపాదన తీసుకువచ్చారు. అంటే యుద్ధం అమెరికా మొదలుపెట్టినా.. యుద్ధం తర్వాత ఏం చేయాలన్న విషయంపై ఇరాన్ క్లారిటీతో ఉన్నదన్న విషయం అర్థమవుతుంది.



అణు దాడులు ఖాయమని, గల్ఫ్ యుద్ధం ముంచు కొస్తుందని ప్రపంచం భయపడుతున్న వేళ.. అనూహ్యంగా కాల్పుల విరమణ ప్రకటించడం వెనుక భారీ హైడ్రామా నడిచింది. అమెరికా తన 'ఆపరేషన్ మిడ్ నైట్ హామర్' ద్వారా ఇరాన్ అణు కేంద్రాలపై దాడులకు సిద్ధమైన వేళ, ఆ గడువు ముగియడానికి కేవలం 90 నిమిషాల ముందు ట్రంప్ నుండి సీజ్‌ఫైర్ ప్రకటన వెలువడింది. ఇరాన్ కూడా వ్యూహాత్మకంగా హార్ముజ్ జలసంధిని మూసివేయబోవడం లేదని, దానికి బదులు టోల్ వసూలు చేస్తామని ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదన వెనుక పాకిస్తాన్ పేరు వినిపిస్తున్నా, అసలు సూత్రధారి మాత్రం చైనా అని తెలుస్తున్నది. ఎందుకంటే మార్చి 31న ఇస్లామాబాద్‌లో సౌదీ అరేబియా, టర్కీ, ఈజిప్టు దేశాల మంత్రులతో కీలక సమావేశం నిర్వహించిన వెంటనే పాక్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ బీజింగ్ వెళ్లిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి. ఇరాన్ ఈ శాంతి ఒప్పందానికి మొగ్గు చూపడం వెనుక చైనా ఇచ్చిన 'స్పష్టమైన హామీ' ఉందని విశ్లేషకులు భావి స్తున్నారు. చైనా తన చమురు అవసరాల కోసం హార్ముజ్ మార్గంపైనే ఆధారపడుతుంది. యుద్ధం జరిగితే చైనా ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుంది.. అందుకే 'యుద్ధం వద్దు - టోల్ కడతాం' అనే ఫార్ములాను చైనా తెరపైకి తెచ్చింది. ట్రంప్ కూడా చైనా పాత్రను ధ్రువీకరించడం గమనార్హం. ఏఎఫ్‌పీ వార్త సంస్థతో ఆయన మాట్లాడుతూ.. 'చైనా ఇరాన్‌ను టేబుల్ వద్దకు తెచ్చింది' అని అనడంతో ఈ విషయంలో క్లారిటీ వచ్చింది. ఇది అమెరికాకు ఒక 'గౌరవప్రదమైన నిష్క్రమణ' మార్గాన్ని ఇచ్చింది. మొత్తానికి ఈ నెల 10వ తేదీన శుక్రవారం ఇస్లామాబాద్‌లో జరిగే చర్చల్లో వచ్చే ఫలితంపైనే ఇరాన్, అమెరికా యుద్ధం ఆధారపడి ఉన్నది. హార్ముజ్ జలసంధి నుంచి వెళ్లే ప్రతి భారీ నౌక (వీఎల్‌సీసీ.. వెరీ లార్జ్ క్రూడ్ క్రూయిజ్) నుంచి 2 మిలియన్ డాలర్లు (దాదాపు రూ. 18.5 కోట్లు) వసూలు చేయాలని ఇరాన్ నిర్ణయించింది. ఒక నౌక సుమారు 20 లక్షల బ్యారెళ్ల ఆయిల్‌ని మోసుకెళ్తుంది. ప్రస్తుత మార్కెట్ ధర బ్యారెల్‌కు 100 డాలర్ల చొప్పున లెక్కిస్తే, ఒక నౌకలోని ఆయిల్ విలువ సుమారు 200 మిలియన్ డాలర్లు (రూ.1,850 కోట్లు) ఉంటుంది.

ఇరాన్ వసూలు చేసే 2 మిలియన్ డాలర్ల టోల్ వల్ల బ్యారెల్ ధరపై ఒక డాలర్ (రూ.92.25) అదనపు భారం పడుతుంది. యుద్ధానికి ముందు హార్ముజ్ నుంచి రోజుకు 100 నుండి 138 నౌకలు తిరిగేవి. ప్రస్తుత యుద్ధ విరామం తర్వాత, ట్రాఫిక్‌ను తిరిగి పునరుద్ధరిస్తే ఇరాన్ రోజుకు కనీసం 100 నౌకలను అనుమ తించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అంటే వంద నౌకలకు 2 మిలియన్లు చొప్పున వసూలు చేస్తే 200మిలియన్ డాలర్లు (రూ.1,848కోట్లు) అవుతుంది. ఇక నెలకు 6 బిలియన్ డాలర్లు (రూ.55,440 కోట్లు), ఏడాదికి 70 నుంచి 90 బిలియన్ డాలర్లు (రూ.6.5 లక్షల కోట్ల నుంచి రూ.8.3 లక్షల కోట్లు) ఇరాన్ ఖాతాలో జమ కానున్నాయి.

జన్యులోపమే పార్కిన్సన్‌కు మూలం

18వ శతాబ్దంలో జేమ్స్ పార్కిన్ సన్ అనే ఆంగ్లవైద్యుడు ఒళ్ళు ఒణుకు వ్యాధి అనే పేరుతో మొదట దీన్ని నిర్వచించిన కారణంగా పార్కిన్సన్స్ వ్యాధి అంటారు. ఈ వ్యాధి వేదకాలంలోనే ప్రస్తావించబడింది. ఆయుర్వేద సంహితలో అంటే ప్రాచీన భారతీయ వైద్యశాస్త్రంలో ఈ వ్యాధి, దాని లక్షణాలు, చికిత్స పేర్కొన బడ్డాయి. నాటి వైద్యశాస్త్ర నిపుణులు దీన్ని కంపవాత మన్నారు. 2500 సంవత్సరాలకు పూర్వమే నైజింగ్ (ఔవతిఏతినిన) అనే చైనా వైద్యశాస్త్రంలో దీని గురించిన ప్రస్తావన వుంది. కంపవాతం ఆయుర్వేద రీత్యా ఒక నరాల జబ్బు. ఈ వ్యాధి సోకిన మనిషి కదలికలో వ్యత్యాసం కనిపిస్తుంది. కూర్చొని, పడుకొని ఉన్నంతసేపూ బాగుంటాడు. కాని లేచి నిలబడి కదలబోతే శరీరం వణికి ఇటూ అటూ కదిలిపోతూ పడిపోతుంటాడు. పార్కిన్సన్ వ్యాధిని ఇప్పటికీ కారణం తెలియని వ్యాధిగానే పరిగణిస్తు న్నారు. జన్యుపరంగా, పర్యావరణ కారణాలవల్ల ఈ వ్యాధి వస్తుంది. పర్యావరణ కాలుష్యం విషపదార్థాలు, ఎరువులు, డ్రగ్స్ (యాంటీ సైకోటికో, వాంతి వచ్చే మందులు) తయారీ, తరచుగా తలనొప్పి తదితర కారణాలతో పార్కిన్సన్ వ్యాధి ముడిపడి ఉంది. మెదడులో ఉత్పన్నమయ్యే డోపమైన్ కణాలు తగ్గిన పక్షంలో ఈ వ్యాధి వచ్చినట్టు నిర్ధారణ చేసుకోవచ్చు. ప్రొటీనోపతి (ప్రోటీన్లకు సంబంధించిన రుగ్మత) వల్ల పార్కిన్సన్ వ్యాధివచ్చే అవకాశముంది. పార్కిన్సన్ వ్యాధి సర్వసాధారణ వ్యాధి. ఇది సమాజంలో ప్రబలంగా ఉంది. 60 ఏళ్లు దాటిన వయోవృద్ధులకు ఇది వస్తుంది. దీన్ని వృద్ధాప్యంలో వచ్చే అంగవైకల్య వ్యాధిగా పరిగణిస్తారు. "వణుకుడు రోగం" లేక "పార్కిన్సన్స్ వ్యాధి" నాడీ కణాలను (నరాల కణాలను) దెబ్బ తీయడం ద్వారా ప్రగతిశీల మెదడు దెబ్బకు దారితీస్తుంది. 'డోపమైన్' అని పలవబడే న్యూరోట్రాన్స్మిటర్ ద్వారా మెదడు అంతటా సంకేతాలు ప్రసరించే బాధ్యత ఈ నాడీ కణాలదే. సాధారణ పరిస్థితులలో, మృదువైన, సమతుల్య కండరాల సమన్వయాన్ని డోపమైన్ సహాయంతో సాధించవచ్చు. ఈ డోపామైన్ అనే ఈ న్యూరోట్రాన్స్మిటర్ లేకపోవడం మూలంగానే "పార్కిన్సన్స్ వ్యాధి" లేక వణుకుడు రోగం మనుషుల్లో సంభవిస్తుంది. పార్కిన్సన్స్ వ్యాధి యొక్క ప్రారంభ మరియు అత్యంత సాధారణ లక్షణాలు శరీరంలోని అవయవాల్లోని ఎదో ఒక భాగంలో... చేతులు లేదా కాళ్ళు లేదా దవడ లోనైనా, వణుకుడు రావడం. చేయి విశ్రాంతి దశలో ఉన్నప్పుడు ప్రకంపన లేదా వణుకు సాధారణంగా గుర్తించ బడుతుంది, సాధారణంగా చూపుడు వేలుకు వ్యతిరేకంగా బొటనవేలు యొక్క కదలికను చూడవచ్చు. దీని రెండవ లక్షణం సాధారణంగా కండరాల పెడసరం లేదా కండరాలు బిగదీయడం. మనిషి స్వేచ్ఛా చలన వలయాల్ని కుంటుపరుస్తూ (పరిమితం చేస్తూ) అనియంత్రితమైన కండరాల పెడసరం లేక కండరాలు పట్టేయడ మనేది వణుకుడు వ్యాధి లక్షణం.వ్యాధికి గురైన వ్యక్తులు చేపట్టిన ఏదైనా పనియొక్క వేగంలో క్రమమైన తగ్గుదలను చూపుతారు. స్నానం లేదా తినడం వంటి సాధారణ కార్యకలాపాల్ని పూర్తి చేయడంలో కూడా వీళ్ళు అసాధారణంగా ఎక్కువసేపు తీసుకోవాల్సి వస్తుంది.సాపేక్షంగా అరుదుగా ఉండే లక్షణాలలో భయము, చొంగ కార్చడం, చర్మ సమస్యలు, మూత్ర సమస్యలు, లైంగిక అసమర్థత ఉంటాయి. వ్యాధి బాధితుడి వణుకుడు గణనీయంగా సదరు వ్యక్తి మాటల్ని మరియు చేతివ్రాతను దెబ్బ తీస్తుంది. వణుకుడు రోగానికి సంభావ్య కారణాలను గుర్తించడానికి పరిశోధన కొనసాగుతున్నప్పటికీ, అదిప్పటికీ తెలియదు. జన్యు కారకాలు మరియు కొన్ని పర్యావరణ పరిస్థితుల్ని వణుకుడు జబ్బుకు ప్రమాద కారకాలుగా భావిస్తారు.

విశ్వసనీయతకు, సంప్రదాయ విలువలకు అధునాతన ఫ్యాషన్లకు కేరాఫ్ ఆర్.ఎస్.బ్రదర్స్

- ఆర్.ఎస్.బ్రదర్స్ 20వ షోరూమ్... అక్టోబర్ 2న - సైదాబాద్, సంతోష్ నగర్ సర్కిల్‌లో శుభారంభం - సుప్రసిద్ధ సినీతార నిధి అగర్వాల్ చేతుల మీదుగా ప్రారంభం



హైదరాబాద్,(సంతోష్ నగర్) అక్టోబర్ 2 (డీకే చాటింపు)వస్త్రప్రియుల్ని అలరిస్తున్న బ్రాండ్ ఆర్.ఎస్.బ్రదర్స్ తమ 20వ షోరూమ్‌ను సైదాబాద్, సంతోష్‌నగర్ సర్కిల్‌లో అక్టోబర్ 2న శుభారంభం చేశారు. ఈ సరికొత్త మెగా షాపింగ్‌మాల్ ఘనమైన ప్రారంభోత్సవం సుప్రసిద్ధ సినీతార నిధి అగర్వాల్ చేతుల మీదుగా జరగడం విశేషం. ఈ శుభారంభం సందర్భంగా పెద్ద ఎత్తున విచ్చేసిన సందర్శకులను ఉద్దేశిస్తూ, నిధి అగర్వాల్– "విశ్వసనీయతకు, సంప్రదాయ విలువలకు, అధునాతన ఫ్యాషన్లకు ఆర్.ఎస్.బ్రదర్స్ నిలువెత్తు ప్రతిబింబం" అన్నారు. ఈ వేడుకను తిలకించేందుకు విచ్చేసిన స్థానిక కుటుంబాల వారిని ఆర్.ఎస్.బ్రదర్స్ యాజమాన్యం హృదయపూర్వక స్వాగతం పలికింది. కుటుంబంలోని అన్ని తరాల వారి అభిరుచులను, అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఫ్యాషన్లలో వైవిధ్యాన్ని ప్రదర్శిస్తూ, అందుబాటు ధరలలో విశ్వసనీయ వస్త్రవిశేషాల్ని అందించడంలో తమ సంస్థ ఎప్పుడూ ప్రథమ శ్రేణిలోనే ఉంటుందని, ఎప్పటికప్పుడు సరికొత్త మైలురాళ్ళను అధిగమిస్తూ, ముందుకు సాగిపోతూ ఉంటుందని ఆర్.ఎస్. బ్రదర్స్ యాజమాన్యం వినమ్రంగా వెల్లడించింది. పి. వెంకటేశ్వర్లు, ఎస్. రాజమౌళి, శ్రీ టి. ప్రసాదరావు, మరియు స్వర్గీయ పి. సత్యనారాయణ గారలు నెలకొల్పిన ఈ సంస్థ తన సుదీర్ఘ ప్రయాణంలో కస్టమర్ల ఆదరాభిమానాలను చూరగొని, మున్ముందుకు సాగిపోతోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని నిర్వాహకులు ఈ విధంగా ప్రసంగించారు. పి. వెంకటేశ్వర్లు (ఫౌండర్ ఁ ఛైర్‌పర్సన్):లి "అనేక దశాబ్దాలుగా సేవలు అందిస్తున్న మా సంస్థ మీ ఆశీస్సులతో 20వ షోరూమ్‌ను ప్రారంభించడం మాకు ఎంతో సంతోషంగా ఉంది. సైదాబాద్ మరియు ఆ పరిసర ప్రాంతాల వారి అభిరుచులకు అనుగుణంగా నాణ్యమైన వైవిధ్యభరిత వస్త్రశ్రేణిని, ఫ్యాషన్లను, అందుబాటు ధరలలో ఒకేచోట అందజేయడం మాకు ఎంతో ఆనందంగా ఉంది. ఎస్. రాజమౌళి (ఫౌండర్ ఁ మేనేజింగ్ డైరెక్టర్):లి "సైదాబాద్‌లోని ఈ సరికొత్త మెగా షోరూమ్ వినూత్న షాపింగ్ అనుభూతి ని మీకు అందిస్తుందని, షాపింగ్‌ప్రియుల్ని తప్పకుండా అలరిస్తుందని మా ప్రగాఢ విశ్వాసం. మీరు కోరుకునే వెరైటీ డిజైన్లు ఇక్కడ తప్పక లభిస్తాయి."లిశ్రీ టి. ప్రసాదరావు (ఫౌండర్ ఁ హోల్–టైం డైరెక్టర్): "సైదాబాద్‌లోని మా కస్టమర్ల అభిరుచుల్ని దృష్టిలో ఉంచుకుని ఇక్కడి సంతోష్‌నగర్ సర్కిల్‌కు మా మెగా షోరూమ్‌ను విస్తరించాం. ఈ ప్రాంతంలోని కుటుంబాలవారు మా సేవలను తప్పకుండా వినియోగించుకోగలరని విశ్వసిస్తున్నాం."పవిత్ర దసరా నవరాత్రుల శుభసందర్భంగా పూర్తి కుటుంబ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆర్.ఎస్.బ్రదర్స్ అందిస్తున్న ప్రత్యేక



కలెక్షన్లు:మహిళల కోసం: అందమైన కంచి పట్టుచీరెలు, ఫ్యాన్సీ చీరెలు, భారతదేశ వ్యాప్తంగా మాస్టర్ వీవర్స్ రూపొందిస్తున్న కళాత్మక సమర్పణలు, పెళ్లి కుమార్తెకు వన్నె తెచ్చే వైవిధ్యభరిత సంప్రదాయ వస్త్రాలుపురుషుల కోసం : అద్భుతమైన డిజైనర్ కుర్తాలు, సాంప్రదాయిక ఎత్నిక్ వస్త్రాలు, ఫార్మల్ సూట్స్, అధునాతన కాజువల్ ట్రెండ్స్ చిన్నారుల కోసం: ఆకర్షణీయమైన అందాల రంగుల్లో ఆకట్టుకునే ట్రెండీ ఫెస్టివల్ సూట్స్ఆర్.ఎస్. బ్రదర్స్ అక్టోబర్ 2న సైదాబాద్, సంతోష్ నగర్ సర్కిల్ లో శుభారంభం చేసిన సరికొత్త 20వ మెగా షోరూమ్ కు విచ్చేసి, దసరా నవరాత్రుల సందర్భంగా అమ్మవారి పూజలకు మీ కుటుంబసభ్యుల అవసరాలకు అనుగుణమైనవి, అదేవిధంగా ఆశ్వీయుజ మాసం వివాహ వేడుకలకు అచ్చంగా సరిపోయే వస్త్ర విశేషాలను కొనుగోలు చేయగలరని, ప్రారంభోత్సవ ఆఫర్లను వినియోగించుకో గలరని నిర్వాహకులు ఆశిస్తూ, అందరికీ ఆత్మీయ స్వాగతం పలుకుతున్నారు

ఆర్టిఐ కమిటీ సభ్యుల నియామకానికి దరఖాస్తుల స్వీకరణ

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల్ (డీకే చాటింపు):సమాచార హక్కు చట్టం--2005ను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడం, సమాచార హక్కు చట్టం అమలుకు సంబంధించి జిల్లా స్థాయిలో సమన్వయం, పర్యవేక్షణ, అమలు ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా స్థాయి సమన్వయ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కమిటీలో ఇద్దరు ఆర్టిఐ కార్యకర్తలను నామినేషన్ రోటేషన్ పద్ధతిలో సభ్యులుగా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాకు చెందిన ఆసక్తి, అర్హత కలిగిన ఆర్టిఐ కార్యకర్తలు జిల్లా స్థాయి సమన్వయ కమిటీలో సభ్యులుగా సేవలందించేందుకు తమ దరఖాస్తులను ప్రజా సమాచార అధికారి / జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా కలెక్టర్ కార్యాలయం, మంచిర్యాలలో ఈ నెల 6వ తేదీ లోగా వ్యక్తిగతంగా సమర్పించవలసి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, సూచనలకు అనుగుణంగా ఇద్దరు ఆర్టిఐ కార్యకర్తలను కమిటీ సభ్యులుగా నామినేట్ చేయడం జరుగుతుందని, జిల్లాలోని ఆర్టిఐ కార్యకర్తలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని నిర్ణీత గడువులోగా తమ దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు.

దసరా నాటికి అమ్మవారి రథం ప్రారంభం

- తుదిమెరుగులు దిద్దుతున్న కళాకారులు
- మాడవీధుల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే...



హన్మకొండ (డి కె చాటింపు)దసరా పర్వదినం నాటికి భద్రకాళి అమ్మవారి రథాన్ని భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భద్రకాళి ఆలయ పరిసరాల్లో కొనసాగుతున్న మాడవీధుల నిర్మాణ పనులను వారు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. తొలుత భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పరిసరాల్లో నిర్మాణంలో ఉన్న మాడవీధులు, అమ్మవారి రథం పనులను



పరిశీలించారు. దసరా ఉత్సవాల సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చే అవకాశం ఉన్నందున పనులను నాణ్యతా ప్రమాణాలతో, వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.అమ్మవారి రథానికి సంబంధించిన పనులు తుది దశకు చేరుకున్నాయని, కళాకారులు రథానికి తుదిమెరుగులు దిద్దుతున్నారని తెలిపారు. దసరా నాటికి రథాన్ని సిద్ధం చేసి ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.మాడవీధుల నిర్మాణం పూర్తయితే ఆలయానికి వచ్చే భక్తులకు మరింత సౌకర్యం కలగడంతో పాటు ఉత్సవాల నిర్వహణకు అనుకూలంగా ఉంటుందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. భక్తుల సౌకర్యం, ఆలయ ప్రాశస్త్యాన్ని దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతి, మిగిలి ఉన్న పనులు, దసరా ఉత్సవాల నాటికి పూర్తి చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వారి వెంట ఖఖఖఖా అధికారులు అజిత్ రెడ్డి,భీమ్ రావు,ఆలయ ఈఓ సునీత,స్థానిక నాయకులు బోడ డిన్న,డివిజన్ అధ్యక్షులు సమద్,మాజీ అధ్యక్షులు సంగీత,గోల్కొండ సాంబయ్య,క్రాంతి కుమార్,శివ,రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

ప్రతి ఒక్కరూ గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

-నారాయణపేటలో గాంధీజీ విగ్రహానికి నివాళులర్పించిన ఎంపీ డీకే అరుణ...
-నారాయణపేటలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు...



నారాయణపేట,(డీకే చాటింపు): మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారంనారాయణపేట జిల్లా కేంద్రంలో గాంధీజీ విగ్రహానికి ఎంపీ డీకే అరుణ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన పోరాటం,ఆయన చూపిన సత్యం,అహింసల మార్గం ప్రపంచానికే ఆదర్శమన్నారు.ప్రతి ఒక్కరూ గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని,దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని తెలిపారు.గాంధీజీ కలలుగన్న స్వచ్ఛ భారత్, గ్రామీణ వికాసం సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యవర్గ సభ్యులు రతంగ్ పాండు రెడ్డి,పగడాకుల శ్రీనివాస్,జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్,మున్సిపల్ చైర్మన్ శ్వేత,వైస్ చైర్మన్ మంజుల,తిరుపతి రెడ్డి,లక్ష్మీ శ్యామ్ సుందర్,కౌన్సిలర్ సత్య రఘుపాల్,రఘువీర్, వెంకట్రాములు,వినోద్, శంకర్,స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.బీఆర్ఎస్ ఆధ్వర్యంలో.. నారాయణపేటలో మహాత్మా గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు విజయ్ సాగర్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అక్టోబర్ 2న గాంధీజీ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా అంతర్జాతీయ అహింసా



దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు ఆయన తెలిపారు.గాంధీజీ మనకు ఇచ్చిన గొప్ప సందేశం, సత్యాన్ని నమ్మాలని, అహింసను పాటించాలని, సమాజంలో ప్రతి ఒక్కరిని గౌరవించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నారాయణమ్మ ప్రతాప్ రెడ్డి, కన్న జగదీష్,సుదర్శన్ రెడ్డి, ఎలక్ట్రీషియన్ శ్రీనివాస్ రెడ్డి, రామ్ రెడ్డి,పూడూరు శీను, గుండోళ్ళ మొగులప్ప, తిరుపతి,చింత రఘు తదితరులు పాల్గొన్నారు.తపస్ ఆధ్వర్యంలో... జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి కార్యక్రమాలు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్)ఆధ్వర్యంలో నారాయణపేటలో ఘనంగా నిర్వహించారు.గాంధీజీ విగ్రహానికి,లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజా కార్యక్రమం నిర్వహించారు.స్వాతంత్ర సమరంలో,దేశ ప్రగతిలో ఇద్దరు మహనీయుల కృషి చిరస్మరణీయమని వారి ఆశయ సాధనకు కృషి చేద్దామని తపస్ జిల్లా అధ్యక్షులు నరసింహ,జిల్లా మహిళా కన్వీనర్ నర్మద కొనియాడారు.దేశానికి వారి సేవలు తరతరాలకు తరగని ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ భాను ప్రకాష్,తపస్ జిల్లా మండల బాధ్యులు నర్మద,లక్ష్మణ్, శ్రీనివాస్,అశోక్,పారిజాత, కుర్మయ్య,భాస్కర్ రెడ్డి,అంజయ్య,పద్మావతి, సౌభాగ్య లక్ష్మి,కృష్ణవేణి, రవికుమార్,కనకప్ప,చిన్న నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన...

జనగామ / పాలకుర్తి అక్టోబర్ 2 డీకే చాటింపు జిల్లా ప్రతినిధిమహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చిట్యాల సోమన్న డిమాండ్ చేశారు. శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ చౌరస్తాలో ప్లే కార్డ్స్ తో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమన్న పాల్గొని మాట్లాడుతూ ఒకవైపున నిత్యవసర ధరలు మండిపోతున్నాయని ఇలాంటి సమయంలో గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించడమే తక్షణ పరిష్కారమని, కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కోసం 2 లక్షల కోట్ల ప్రత్యేక ప్యాకేజీని వెంటనే ప్రకటించి ఉపాధి పనులు చేపట్టాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టంలో 125 రోజులు పని దినాలు పెంచిన కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయింపులో భారీ కోత విధించిందని, కేంద్రం ఇచ్చే 90% నిధుల వాట నుండి 60 శాతానికి కుదించిందని, రాష్ట్ర ప్రభుత్వాల మీద 40% అధిక భారాన్ని మోపడం చూస్తే పేదలకు పని కల్పించే బాధ్యత నుండి కేంద్ర ప్రభుత్వం తప్పుకోవడంలో భాగమేనని, పారదర్శకత పేరుతో రెండుసార్లు ఫోటోలు ఆన్లైన్లో అప్లోడ్ అయితేనే వేతనాలు ఇస్తామనడం ఆందోళన కలిగిస్తుందని, తక్షణం రెండుసార్లు ఫోటోల విధానాన్ని రద్దు చేయాలని, పనిముట్లు ఇచ్చే పద్ధతిని నిలిపివేయడం పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించకపోవడం వార వారం వేతనాలు ఇవ్వకపోవడం సమ్మర్ అలవెన్స్ రద్దు చేయడం, దూర ప్రాంతాల పనికి లోకల్ ట్రావెలింగ్ అలవెన్స్



రద్దు చేయడం కూలీల పని డిమాండ్ అప్లికేషన్ తీసుకోకపోవడం వంటి చర్యలు పనిని రద్దు చేయడం దానిలోనే భాగమే అని, గ్రామీణ కూలీలు వ్యవసాయ పనులు కరువై ఉపాధి లేక వస్తువులతో అల్లాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేసి కరువు వర్షాభావం ప్రకృతి వైపరీత్యాలతో ఇప్పటికే తీవ్రంగా దెబ్బతిన్న గ్రామీణ ప్రజలను ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, తక్షణం గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధాతథంగా అమలు చేసి ఉపాధి కూలీలకు 200 రోజులు పని కల్పించి రోజువారి కూలీ 800 రూపాయలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు కాకర్ల పద్మ, మండల అధ్యక్షులు కాకర్ల బాబు, కే ఎల్లమ్మ, కోంరమ్మ, సోమనరసమ్మ, కే ప్రవీణ్, సోమలక్ష్మి, జి లక్ష్మి, పి వెంకటమ్మ, మైసమ్మ, సోమక్క, బాలమ్మ, చంద్రమ్మ, బుచ్చమ్మ, కే ఎల్లమ్మ, ఈ లచ్చమ్మ, కే లచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు , చిన్నారుల భద్రత లో నిజామాబాదు షి టీం బృందం



నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 02 (డీకే చాటింపు):ఆపద సమయంలో అతివలకు అండగా నిజామాబాదు షి టీం బృందం 24 గంటలు అందుబాటులో ఉంటూ సేవలందిస్తుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, తెలియజేశారు.నిజామాబాదు జిల్లాలో మహిళలు , చిన్నారుల భద్రతకై , రక్షణకై నిజామాబాదు జిల్లా షీ టీం బృందం అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల రక్షణకై విధులను నిర్వర్తిస్తుందని అన్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఆకతాయిలు అల్లరి చేస్తూ మహిళలను వేధించిన సందర్భాలలో రెడ్ హ్యాండెడ్ గా జనవరి 2026 నుండి సెప్టెంబర్ 2026 వరకు 154 కేసులు నమోదు చేసినట్లు , షీ టీం బృందం ప్రత్యేకంగా రాత్రి సమయా లలో రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాలలో సంచరిస్తూ మహిళలను వేధిస్తున్న వారిపై దృష్టి సారించిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నిజామాబాదు షీ టీం బృందాలు యువతులకు , విద్యార్థిని విద్యార్థులకు , పని స్థలాలలో మహిళలకు ప్రత్యేకంగా 416 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి చైతన్య పరచడం జరుగుతుంది. షీ టీం బృందాల ద్వారా 161 ఈ పెట్టీ కేసుల నమోదు చేయడం జరిగిందని తెలిపారు.షీ టీం బృందాలు జిల్లా వ్యాప్తంగా 1,027 హాట్స్పాట్ల లో తనిఖీ చేయడం జరిగింది , పలు గ్రామాలలో అవగాహన



కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. షి టీం బృందం సభ్యులు చాకచక్యంగా వ్యవహరిస్తూ నవరాత్రి ఉత్సవాలలో ప్రత్యేక బృందంచే మహిళలకు రక్షణగా,మహిళలు వేధింపు లకు గురికాకుండా అడ్డు పడుతూ ఆకతాయిల పట్ల చట్టపరంగా వ్యవహరిస్తూ ఉందని తెలిపారు. 61 కౌన్సిలింగ్ ల ద్వారా కేసులలో పరిష్కారం చూపబడింది అని తెలిపారు. ఆపత్కాల సమయంలో నిజామాబాద్ షి టీం బృందాల ను సంప్రదించా లంటే 8712659795 నంబర్ కు ఫోన్ ద్వారా సంప్రదించా లన్నారు. 59 గ్రామాలలో కార్యక్రమాలు నిర్వహించి మహిళల పట్ల జరిగే నేరాలపై , చైల్డ్ మ్యారేజ్ , సైబర్ నేరాలపై , సోషల్ మీడియా నేరాలపై , చిన్నారులకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ లపై అవగాహనలు కల్పించి చైతన్యపరచడం జరిగిందని తెలియజేశారు. మహిళల సమస్యలతో దాదాపు 62 మొబైల్ ఫోన్ కాల్స్ వచ్చినట్లు వారికి తగిన సమస్య పరిష్కారానికి కృషి చేసినట్లుతెలిపారు.మహిళలకు , చిన్నారులకు రక్షణగా నిజామాబాదు పోలీస్ వ్యవస్థ 24 గంటలు అందుబాటులో ఉంటూ సేవలందిస్తుందని హామీ ఇచ్చారు.

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహత్మా గాంధీ జయంతి వేడుకలు

నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 02 (డీకే చాటింపు):నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు కార్యాలయంలో శుక్రవారం మహత్మాగాంధీ జయంతి వేడుకలు అదనపు డి. సి. పి (అడ్మిన్) ఎన్. శుభం ప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మహాత్మాగాంధీజి అనునరించిన అహింస , సత్యాగ్రహం ప్రజలకు ఎంతో స్ఫూర్తినిచ్చాయనీ కులం , మతం , లింగ విభేదాలను పట్టించుకోకుండా అంతా సర్వ సమానులేనని ఆయన బోధించారని మహత్ముడు కలలు కన్న గ్రామస్వరాజ్యం ద్వారానే దేశం అభివృద్ధి చెందుతుందని , పేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎంతో ఉపయోగపడు తున్నాయి అని అన్నారు.ఈ సందర్భంగా ఎ.సి.పి (



ఎ.ఆర్) కృష్ణ , ఆఫీస్ సూపరింటెండెంటులు శ్రీ శంకర్ , వనమాల , జగతి , రిజర్వ్ ఇన్స్పెక్టర్స్ , పోలీస్ కార్యాలయం సిబ్బంది , సి.సి. ఆర్.బి సిబ్బంది , సి.ఎస్.బి సిబ్బంది , ఐ.టి కోర్ సిబ్బంది , పోలీస్ కంట్రోల్ రూశీ సిబ్బంది , సెంట్రల్ కాంప్లెంటు సెల్ సిబ్బంది తదితరులు హాజరుకావడం జరిగింది.

గాంధేయ మార్గం ఆదర్శం, అనుసరణీయం

- జయంతి వేడుకల్లో మేయర్

నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 02 (డీకే చాటింపు) : గాంధేయ మార్గం అందరికి ఆదర్శం, అనుసరణీయమని నగర మేయర్ కూరగాయల ఉమారాణి అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం నిజామాబాద్ నగరంలోని గాంధీచౌక్ లో గల మహత్ముని విగ్రహానికి మేయర్ తో పాటు అదనపు కలెక్టర్ భుజంగరావు, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి



సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఇరువురు జాతి నేతలు దేశానికి అందించిన సేవల గురించి కొనియాడారు. మహనీయులు చూపిన బాటలో పయనిస్తూ దేశాభ్యున్నతికి, సమాజ హితానికి పాటు పడాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, ఆయా సంఘాల ప్రతినిధులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

వనస్థలిపురంలో ఘనంగా ప్రారంభమైన

- సీఎంఆర్ షాపింగ్ మాల్
- నూతన షోరూమ్ ను ప్రారంభించిన
- ప్రముఖ సినీ నటి మీనాక్షి చౌదరి





హైదరాబాద్, 1 (డీకే చాటింపు): నాణ్యత, విస్తృతమైన కలెక్షన్లు, వినియోగదారుల సంతృప్తికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్న సీఎంఆర్ షాపింగ్ మాల్, గురువారం వనస్థలిపురంలో తన నూతన షోరూమ్ ను ఘనంగా ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవంతో వనస్థలిపురం, పరిసర ప్రాంతాల ప్రజలకు సరికొత్త షాపింగ్ అనుభూతిని అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటి మీనాక్షి చౌదరి ముఖ్య అతిథిగా హాజరై నూతన షోరూమ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ గ్రూప్ చైర్మన్ మావూరి వెంకట రమణ గారు, డైరెక్టర్ శ్రీ మావూరి బాలాజీ గారు పాల్గొన్నారు. అలాగే ఎక్స్ ఎంపీ , ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ గారు, తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్లారెడ్డి రెడ్డి, ఎల్బీ నగర్ బీజేపీ ఇన్చార్జ్ సామ రంగారెడ్డి , , ల్యాండ్గార్డ్, ఎక్స్ కౌన్సిలర్, యాదగిరిగుట్ట బోర్డు మెంబెర్ పి. ఈశ్వరమ్మ యాదవ్ , షోరూమ్ యజమాని పి. కృష్ణ యాదవ్ , సురేష్ యాదవ్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ ప్రారంభోత్సవంలో తొలి కొనుగోలుదారుగా పి. కృష్ణ యాదవ్ నిలిచారు. ఈ సందర్భంగా జరిగిన ప్రెస్మీట్లో మీనాక్షి చౌదరి మాట్లాడుతూ, సీఎంఆర్ షాపింగ్ మాల్ లోని చీరల కలెక్షన్లు తనకు ఎంతో నచ్చాయని, తాను కూడా క్రమం తప్పకుండా సీఎంఆర్ లో షాపింగ్ చేస్తుంటానని తెలిపారు. ఇక్కడ లభించే విభిన్నమైన చీరల డిజైన్లు, కలెక్షన్ల పట్ల తనకున్న అభిరుచిని ఆమె వెల్లడించారు. వేదికపై ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన మీనాక్షి చౌదరి, వనస్థలిపురం ప్రజలకు తనపై ఎంతో అభిమానం ఉందని, అదే విధంగా తనకూ ఇక్కడి ప్రజలంటే ఎంతో ఇష్టమని పేర్కొన్నారు. అనంతరం వేదికపైనే పాటలకు నృత్యం చేస్తూ ప్రేక్షకులను అలరించారు. దీంతో ప్రారంభోత్సవ వేడుక మరింత ఉత్సాహభరితంగా మారింది. నూతనంగా ప్రారంభమైన సీఎంఆర్ షాపింగ్ మాల్ లో చీరలు, సంప్రదాయ దుస్తులు, పురుషులు, మహిళలు, చిన్నారుల వస్త్రాలతో పాటు విభిన్నమైన ఫ్యాషన్, లైఫ్ స్టైల్ కలెక్షన్లు అందుబాటులో ఉన్నాయి. అన్ని వయసుల వారికి, కుటుంబ సభ్యులందరికీ ఒకే చోట విస్తృతమైన షాపింగ్ సౌకర్యాన్ని అందించేలా మాల్ను రూపొందించారు. ఈ సందర్భంగా సీఎంఆ ర్ షాపింగ్ మాల్ చైర్మన్ మావూరి వెంకట రమణ మాట్లాడుతూ, వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులను, ఆకర్షణీయమైన ధరలను అందించడంతో పాటు ప్రతి షాపింగ్ను ఒక మధురమైన అనుభూతిగా మార్చడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. వినియోగదారుల ఆదరణతో మరిన్ని ప్రాంతాలకు తమ సేవలను విస్తరిస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రారంభోత్సవ కానుకగా ప్రింటెడ్ క్రేప్ సారీ కేవలం 89 రూపాయలకే అందిస్తూ మరెన్నో అద్భుతమైన ఆఫర్లను అన్ని కేటగిరీస్ లోను అందిస్తున్నామని తెలియజేశారు. వనస్థలిపురంలో నేటి నుంచి ప్రారంభమైన సీఎంఆర్ షాపింగ్ మాల్ స్థానిక ప్రజలకు సరికొత్త షాపింగ్ గమ్యస్థానంగా నిలవనుంది. వనస్థలిపురం, పరిసర ప్రాంతాల ప్రజలందరూ నూతన షోరూమ్ను సందర్శించి, విస్తృతమైన కలెక్షన్లను ఆస్వాదించాలని జవీ= యాజమాన్యం ఆహ్వానించింది.

మూడోవ వార్డు అభివృద్ధికి నిధులు కేటాయించాలి

-ఎంపీ డీకే అరుణకు ఆ వార్డు కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ వినతి...
-ఎంపీని సత్కరించిన కౌన్సిలర్...



నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట మున్సిపాలిటీలో మూడో వార్డులో నెలకొన్న వివిధ సమస్యలను పరిష్కరించాలని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణకు ఆ వార్డు కౌన్సిలర్కాకర్ల నారాయణమ్మ భీమయ్య ముదిరాజ్ ఓ వినతి పత్రాన్ని అందజేశారు. గాంధీ జయంతి నేపథ్యంలో శుక్రవారం నారాయణపేటలో మూడో వార్డులోని గాంధీ విగ్రహానికి ఎంపీ డీకే అరుణ పూలమాల వేసేందుకు రాగా అవార్డు(మూడో వార్డు) కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ శాలువా, పూలమాలతో ఎంపీని ఘనంగా సత్కరించారు. అనంతరం తమ వార్డులో నెలకొన్న వివిధ సమస్యల పరిష్కారం కోసం నిధులను కేటాయించాలని ఎంపీకి కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ భీమయ్య ముదిరాజ్ విన్నవించుకున్నారు. ప్రధానంగా శ్రీనగర్ కాలనీలో డ్రైనేజీలు, రోడ్ల,సరస్వతి నగర్ కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని, నక్కరామయ్య కాలనీలో బ్రిడ్జిని నిర్మించేందుకు ఎంపీ నిధులు కేటాయించాలని ఎంపీకి విజ్ఞప్తి చేశారు. అందుకు ఎంపీ డీకే అరుణ సానుకూలంగా స్పందించినట్లు కౌన్సిలర్ తెలిపారు. త్వరలోనే మీ వార్డు అభివృద్ధికి నిధులను మంజూరు చేయిస్తామని,ఆ నిధుల ద్వారా వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకోవాలని ఎంపీ సూచించారు .అందుకు ఎంపీ డీకే అరుణకు వార్డు కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కొండ శ్వేత,వైస్ చైర్మన్ మంజుల,బిజెపి నేతలు రతంగ్ పాండు రెడ్డి, సత్య యాదవ్,శ్రీనివాసులు, పోషల్ వినోద్,జి.ఆర్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు ఆచరణీయం

- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



మహబూబ్నగర్,(డీకే చాటింపు): మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు ఆచరణీయమని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరై మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్య సాధనలో మహాత్మా గాంధీ కీలక పాత్ర పోషించారని, సత్యం, అహింస, శాంతి, సత్యాగ్రహం వంటి ఆచరణీయ సిద్ధాంతాలను అనుసరించి స్వతంత్రాన్ని సాధించారని తెలిపారు. మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం, సత్యనిష్ఠ, నిరాడంబర జీవనం, దేశ సేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయమని తెలిపారు. సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావం పెంపొందించడంతో పాటు ప్రజాసేవలో నిజాయితీ, బాధ్యత, పారదర్శకత వంటి విలువలను పాటించాలని, గాంధీజీ కలలు కన్న స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన, సమానత్వం కలిగిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భైరామల్ గూడ డివిజన్ అనుపమ నగర్ లో సేవా సంకల్ప అభియాన్లో స్వచ్ఛభారత్ కార్యక్రమం

- స్వచ్ఛత -- పర్యావరణ పరిరక్షణ -- సేవా సంకల్పం
- దేశ సేవే మన సంకల్పం - భైరామల్గూడ బిజెపి
డివిజన్ అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్



ఎల్బీనగర్, అక్టోబర్ 2(డీకే చాటింపు)ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ చేపట్టిన సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు భైరామల్గూడ డివిజన్లో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. భైరామల్గూడ డివిజన్ అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో, డివిజన్ జనరల్ సెక్రటరీ అమర్నాథ్ రెడ్డి పర్యవేక్షణలో అనుపమ నగర్లో స్వచ్ఛభారత్ కార్యక్రమంతో పాటు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది . ??అదేవిధంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి మరియు మాజీ ప్రధానమంత్రి భారతరత్న శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించి, వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు బొగ్గుల మాధవ రెడ్డి మాట్లాడుతూ, మహాత్మా గాంధీ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన గొప్ప నాయకుడని అన్నారు. అలాగే లాల్ బహదూర్ శాస్త్రి నిజాయితీ, నిరాడంబరత, నైతిక విలువలకు ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. రాజకీయ నాయకులు ప్రజాసేవలో నిజాయితీగా, నిబద్ధతతో వ్యవహరించేందుకు లాల్ బహదూర్ శాస్త్రి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బొగ్గుల మాధవ రెడ్డి, అనుపమ నగర్ కాలనీ అధ్యక్షులు శేఖర్ రెడ్డి, డివిజన్ జనరల్ సెక్రటరీ గౌని వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షులు కంది శ్రీనివాస్ రెడ్డి, శక్తి కేంద్ర ఇన్చార్జ్ రాజవర్ధన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఓబీసీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బుర్రం ప్రకాష్, సెక్రటరీ గోవర్ధన్ యాదవ్, మోర్చా అధ్యక్షులు వెంకటాచారి, ప్రవీణ్ కుమార్, మహిళా మోర్చా నాయకురాలు సృజన, సిహెచ్ భాస్కర్, లక్ష్మీకాంత్ రెడ్డి, అభిరామ్ రెడ్డి, అనిల్ కుమార్ గౌడ్, కాలనీ ఉపాధ్యక్షులు లక్ష్మణరావు, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ మెరిస్ పాఠశాల ఆధ్వర్యంలో మిషన్ క్లీన్ ఉ గ్రీన్ కార్యక్రమం...





బెల్లంపల్లి(డీకే చాటింపు)పట్టణంలోని సెయింట్ మెరిస్ పాఠశాల ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా "మిషన్ క్లీన్ఉగ్రీన్ 2026" కార్యక్రమాన్ని నిర్వహించారు. దాదాపు రెండు వందల మంది పాఠశాల విద్యార్థులతో అధ్యాపకులు కలిసి పట్టణంలోని రద్దీ ప్రాంతాలలో రోడ్లను ఊడ్చి చెత్తా చెదారాలను ఎత్తివేసి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ రేంజర్ పూర్ణచందర్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకుని అందరికీ ఆదర్శంగా నిలవాలని ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం పట్ల విద్యార్థులకు సమాజం పట్ల అంకితభావం పరిసరాల పరిశుభ్రత అనే వాటిపై అవగాహన పొందుతారని ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల మేనేజ్మెంట్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు,పాల్గొన్నారు.

సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీ తెరిపించాలని టానాఖుర్దు గ్రామ పంచాయతీ తీర్మాణం



నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 02 (డీకే చాటింపు): మూతపడిన చీజూఖీ సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీని తెరిపించి దాని బెల్లం కేంద్రంగా మార్చి ప్రభుత్వమే నడిపించాలని తానా ఖుర్దు గ్రామ సర్పంచ్ కుచన్ పల్లి జలంధర్ రెడ్డి తెలిపారు. గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం తానా కుర్దు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కే జలంధర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించామని ఉప సర్పంచ్ కంజర కిరణ్ తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ సమస్యలు,అభివృద్ధి కార్యక్రమాలతో పాటు చెరుకు ఉత్పత్తిదారుల విజ్ఞప్తి మేరకు గ్రామంలో రైతులు చెరుకు పండించేందుకు ముందుకు వస్తున్న సందర్భంలో ముందుగా మూతపడిన ఎన్ఎస్ఎఫ్ సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీని ప్రభుత్వం తెరిపించాలని సభ్యులు డిమాండ్ మేరకు తీర్మానాన్ని ఆమోదించడమైనదని కిరణ్ తెలియజేశారు. ఈ తీర్మానాన్ని ప్రభుత్వానికి పంపనున్నట్లు వారు తెలిపారు.ఇంకా ఈ సమావేశంలో ఉప సర్పంచ్ కంజర కిరణ్,పంచాయతి కార్యదర్శిఏ.మృధుల,సభ్యులు తిరుపతి పూజ,వి సుప్రియ,వి రవి, కారో బర్ గాజుల అరుణ్ లతో పాటు మాజీ సర్పంచ్ వేల్పూర్ భూమయ్య,అంచ మల్కా రెడ్డి, బి సాగరిక, రాణి,కె గంగామణి,పెరిక లింగం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల రెండు డి ఏ ల మంజూరు పై టీఎన్జీవో ల హర్షం



నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 02 (డీకే చాటింపు):రెండు ణూూ విడుదల కోసం కేబినెట్ ఆమోదం పట్ల ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రివర్యులు , మల్లుబట్టివిక్రమార్క ,ా+జుజూూజ రాష్ట్ర చైర్మన్, మారం జగదీశ్వర్ ,ా+జుజూూజ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు , మరియు టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ా.వీ.హుస్సేని (ముజీబ్) లకు కృతజ్ఞతలు తెలియచేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ప్రధాన సమస్యల్లో ఒకటైన పెండింగ్ ణూూ ల విడుదల కోసం నిన్న క్యాబినెట్ నందు రాష్ట్ర ప్రభుత్వం రెండు ణూూ లను విడుదల చేస్తూ తీర్మానం చేసేందుకు కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు (సంక్షేమ పథకాలు) పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ,ాజుజ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు(ాజు,ూా మైనార్టీ సంక్షేమం) మహమ్మద్ అలీ షబ్బీర్ నిజాంబాద్ రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులు రేకులపల్లి భూపతి రెడ్డి మరియు ు+జుజూూజ రాష్ట్ర చైర్మన్, టిఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మారం జగదీశ్వర్ ,సెక్టార్ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మరియు టివిన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ా.వీ.హుస్సేనీ (ముజీబ్) మరియు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున టీఎన్జీవో నిజాంబాద్ జిల్లా పక్షాన ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తూ.జిల్లా చైర్మన్, ఎంప్లాయిస్ జూూజఉ టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు సుమన్ కుమార్ కార్యదర్శి శేఖర్ కృతజ్ఞతలు తెలియజేశారు.మిగతా పెండింగ్ సమస్యల పరిష్కారం కొరకు, ప్రధానంగా్ా=జ రిపోర్టును తెప్పించుకొని 51% ఫిట్మెంట్ తో నూతన పేస్కేళ్ళు అమలు చేయాలని, మిగిలిన పెండింగ్ ణూూ ల విడుదల చేయాలని, పెండింగ్ బిల్లుల కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగ, పెన్షనర్లకు స్వాంతన చేకూర్చే విధంగా బిల్లులు అన్ని మంజూరు చేయాలని,జ్ఞూూ రద్దు మరియు పాత పెన్షన్ విధానం అమలు కోసం చర్యలు తీసుకోవాలని, హెల్త్ కార్డుల అమలులో తలెత్తుతున్న సమస్యలన్నింటినీ పరిష్కరించాలని, అలాగే ప్రభుత్వం మీద ఎలాంటి ఆర్థిక భారం పడని, ఆర్థికేతర సమస్యలను యుద్ధ ప్రాతిపది కన పరిష్క రించుటకు చర్యలు తీసుకోవాలన్నారు.

ఘనంగాజాతిపితమహాత్మ గాంధీ జయంతి వేడుకలు

- టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి



మహేశ్వరం అక్టోబర్ 2 (డికే చాటింపు)జాతిపితమహాత్మ గాంధీ జేయంతి సందర్భంగా ప్రశాంత్ హిల్స్ డివిజన్ 58లో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమ ముఖ్య అతిథిగా టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి హాజరైయారు అనంతరం మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘణ నివాళులు అర్పించారు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాన్ని అందించిన జాతిపిత మహాత్మా గాంధీ ఈ దేశ ప్రజలకు ఆదర్శంగా నిలిచారాని వ్యాఖ్యనించారి ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నియోజకవర్గం నాయకులు, డివిజన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

గాంధీజీ చూపిన సత్యం, అహింసా మార్గం నేటి తరానికి ఆదర్శం

- కట్ట మైసమ్మ ఆలయ చైర్మన్ గంగపుత్ర భాస్కర్



ఎల్బీనగర్, (డీకే చాటింపు)మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సరూర్ నగర్ గాంధీ బొమ్మ దగ్గర గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సరూర్నగర్ కట్ట మైసమ్మ ఆలయ చైర్మన్ గంగపుత్ర భాస్కర్ హాజరై ఎమ్.శంకర్. ఎస్.పురుషోత్తం సంతోష్ లతో కలసి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గంగపుత్ర భాస్కర్ మాట్లాడుతూ.. భారతదేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ చేసిన త్యాగాలు, ఆయన పాటించిన సత్యం, అహింసా సిద్ధాంతాలు దేశ ప్రజలకు ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. గాంధీజీ ఆశయాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, సమగ్రత, శాంతి, సామాజిక అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.

డ్రగ్స్ పైన యుద్ధం మనమందరం సైనికులం

పి శ్రీనివాస్ రావ్ ఈగల్ ఫోర్స్ ఇన్స్పెక్టర్



హైదరాబాద్, అక్టోబర్2, సమాచార యోగి:-తెలంగాణ ఈగల్ ఫోర్స్ తెలంగాణ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల దుష్ప్రభావాలపై విద్యార్థులకు యువజనులకు అవగాహన కల్పించుటలో తమ వంతు కృషి చేస్తున్న సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సేవారత్న అవార్డ్ గ్రహీత డాక్టర్ టి సురేందర్ కు అభినందనలు తెలియజేస్తూ ఈగల్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ పి శ్రీనివాస్ రావ్ గాంధీజయంతి వేడుకల సందర్భంగా ఎల్బిస్టేడియం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రతిజ్ఞ ప్రశంసా పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ సార్ మాట్లాడుతూ డ్రగ్స్ నుండి స్నేహితులు, కుటుంబ సభ్యులు, పాఠశాలలు, కళాశాలలు సమాజాన్ని రక్షించడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1098 కి కాల్ చేయాలని తెలిపారు. అలా కాల్ చేసిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయి అని తెలియజేశారు.

పిఠాపురంలో రోడ్లకు మహర్దశ

కాకినాడ, : ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గాన్ని దేశంలోనే ఒక ఆదర్శవంతమైన మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా నియోజకవర్గవ్యాప్తంగా పల్లెల నుంచి పట్టణాల వరకు మౌలిక వసతుల కల్పనకు, ముఖ్యంగా రహదారుల పునర్నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. కేవలం రోడ్ల నిర్మాణం, మరమ్మతుల కోసమే ఏకంగా రూ. 200 కోట్లకు పైగా నిధులను వెచ్చించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సాస్కీ, రోడ్లు భవనాల శాఖ, పంచాయతీరాజ్ శాఖల భాగస్వామ్యంతో మొత్తం 307 కిలోమీటర్ల మేర నూతన రహదారుల నిర్మాణ ప్రణాళికలు రూపొందించారు. ఇప్పటికే రూ. 100 కోట్ల అంచనా వ్యయంతో 152 కిలోమీటర్ల మేర 611 రోడ్ల నిర్మాణ పనులు విజయవంతంగా పూర్తయ్యాయి. నిర్ణీత లక్ష్యంలో దాదాపు 80 శాతం పనులు పూర్తి కావడంతో పిఠాపురం నియోజకవర్గంలో రవాణా వ్యవస్థ రూపురేఖలు మారిపోయి గ్రామాల్లో కొత్త కళ సంతరించుకుంది.రహదారుల నిర్మాణంలో ప్రజల, రైతులు, మత్స్యకారుల అవసరాలను ప్రాతిపదికగా తీసుకున్నారు. దశాబ్దాలుగా తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్న ఉప్పాడ తీరప్రాంత మత్స్యకారుల కోసం ప్రత్యేకంగా జెట్టీకి వెళ్లే మార్గంలో గ్రావెల్ రోడ్డును నిర్మించి వారి రవాణా కష్టాలను తీర్చారు. అంతేకాకుండా సముద్ర కోత వల్ల ఇళ్లను కోల్పోయిన మాయాపట్నం మత్స్యకారులకు సుబ్బంపేట సమీపంలో కల్పించిన కొత్త మాయాపట్నం పునరావాస కాలనీలో 13 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ రూ. 1.52 కోట్లతో 1.5 కిలోమీటర్ల సీసీ రోడ్లు, 2.8 కిలోమీటర్ల డ్రెయినేజీ వ్యవస్థను ఏర్పాటు చేశారు.కొత్తసూరాడపేట పునరావాస కాలనీకి సైతం రూ. 93 లక్షలతో 1.6 కిలోమీటర్ల సిమెంటు రోడ్లు నిర్మించి, ప్రధాన రహదారికి అనుసంధానం చేశారు. తుపాన్ల ధాటికి పూర్తిగా కొట్టుకుపోయిన యు.కొత్తపల్లి మండలంలోని అమరవిల్లి-రామన్నపాలెం బీచ్ రోడ్డును రూ. 88 లక్షలతో పునర్నిర్మించడం ద్వారా వేలాది మంది ప్రజలకు, స్థానిక బషీర్ బీబీ ఆలయ దర్శనానికి వెళ్లే భక్తులకు మార్గం సుగమమైంది.సెజ్ పరిధిలో ఉండి ఏళ్ల తరబడి అభివృద్ధికి దూరమైన ముమ్మడివారిపాడు గ్రామానికి రూ. 79.70 లక్షలతో శాశ్వత రహదారిని



అందుబాటులోకి తెచ్చారు. కొత్తపల్లి గ్రామంలో ప్రజల చిరకాల కోరికైన శ్మశాన వాటిక దారిని రూ. 26.30 లక్షలతో సీసీ రోడ్డుగా మలిచారు. కొండెవరం గ్రామ పరిధిలోని పిఠాపురం-ఉప్పాడ ఆర్ అండ్ బీ రోడ్డును రూ. 1.22 కోట్ల ఉపాధి నిధులతో పవన్ కళ్యాణ్ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించారు. మరోవైపు దశాబ్దాలుగా గుంతలమయమై నరకప్రాయంగా మారిన గొల్లప్రోలు మండలం వెన్నెపూడి జీఎన్టీ ప్రధాన రహదారిని రూ. 85 లక్షలతో, గొల్లప్రోలు-తాటిపర్తి పుంత రోడ్డును రూ. 1.46 కోట్లతో పునర్నిర్మించి రైతులకు, ప్రయాణికులకు ఊరటనిచ్చారు. చిత్రాడ గ్రామంలోని ఈబీసీ కాలనీ వాసుల కోసం రూ. 3 కోట్లతో సీసీ రోడ్లు, ఆధునిక డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టడంతో పాటు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల భద్రతకై రూ. 50 లక్షలతో ప్రహరీ గోడను నిర్మించారు.వ్యవసాయ రంగ సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ 'పల్లెపండుగ 2.0' ద్వారా పంట పొలాల మధ్య ఉన్న డొంక రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. పి.రాయవరం, బి. ప్రత్తిపాడు గ్రామాల్లో కోటి రూపాయలకు పైగా వెచ్చించి 3 కిలోమీటర్ల మేర నిర్మించిన గ్రావెల్ రోడ్లు దాదాపు 200 ఎకరాలకు పైగా వ్యవసాయ భూములకు మెరుగైన రవాణా సదుపాయాన్ని కల్పించాయి. అభివృద్ధి పనులపై నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. ప్రస్తుతం పురోగతిలో ఉన్న 70 కిలోమీటర్ల పెండింగ్ రోడ్డు పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రహదారుల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని, అధికారులు నిరంతరం పర్యవేక్షణ జరపాలని స్పష్టం చేశారు

జనసేన పవర్ ఫుల్ ప్లాన్



విజయవాడ, : జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సైలెంట్ గా తన పని తాను చేసుకుని పోతున్నారు. ఒక వైపు పార్టీ అధినేతగా జనసేనను సంస్థాగతంగా బలోపేతం చేసే కార్యక్రమాలు చేస్తున్నారు. మరో వైపు ఉప ముఖ్యమంత్రిగా తన దగ్గర ఉన్న ప్రాధాన్యత కలిగిన శాఖలను పూర్తిగా అవగాహన చేసుకుని వాటి పనితీరులో మెరుగుదల చూపిస్తున్నారు. అటవీ శాఖ ద్వారా గిరిజన ప్రాంతాలలో రోడ్లు వేయించి అడవి తల్లి బాట పేరుతో వారికి దారి చూపిస్తున్నారు. అలాగే పంచాయతీ రాజ్ శాఖ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడుతున్నారు. పనిలో పనిగా పర్యావరణ శాఖ మీద కూడా ఆయన దృష్టి పెట్టారు. ఇటీవల అనకాపల్లి జిల్లాలో ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం అయిన పంచదార్ల వద్ద అక్రమ మైనింగ్ జరుగుతోందని తెలిసి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నో మైనింగ్ జోన్ గా ప్రకటించాలని కూడా సూచించారు.ఇక పార్టీ పరంగా చూస్తే పవన్ కళ్యాణ్ బూత్ లెవెల్ నుంచి జనసేనను పటిష్టం చేసే కార్యక్రమం ముమ్మరం చేశారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే వారికే పెద్ద పీట వేస్తున్నారు. అంతే కాక వారు జనసేనలో ఏళ్ళ తరబడి పనిచేసేలా ఉండడమే అర్హతగా చూసుకుంటున్నారు. రేపు జరిగే స్థానిక ఎన్నికల్లో జనసేన జెండా ఎత్తిన వారికే సీట్లు అన్న విధానం కూడా తీసుకుని రావాలని చూస్తున్నట్లుగా చెబుతున్నారు. ఈ విధంగా జనసేనను నమ్ముకుంటే తమకు న్యాయం జరిగింది అన్నది పార్టీ క్యాడర్ అంతా అనుకుని సుదీర్ఘ కాలం పాటు గట్టిగా నిలబడేలా జనసేన అధినాయకత్వం పక్కాగా ప్రణాళికలను రచిస్తోంది అని అంటున్నారు. ఇక దైనందిన విషయాల్లో ప్రత్యర్థుల మీద విమర్శలు ఉంటూ ఉంటాయి. వైసీపీ మీద ప్రతీ రోజూ విమర్శలు చేసే విధానానికి జనసేన దూరంగా ఉంటోంది. అందుకే ఆ పార్టీ తన లక్ష్యాలను ఏమిటో నిర్దేశించుకుని వాటికి అనుగుణంగా ముందుకు సాగుతోంది అని అంటున్నారు. వారిని వీరు వీరిని వారు విమర్శించుకోవడం వల్ల ఉపయోగం లేదని మీడియాలో హైప్ క్రియేట్ కావడం తప్ప గ్రౌండ్ లెవెల్ లో ఏమీ ఉండదని జనసేన భావిస్తోంది. అందుకే జనసేన ఈ తరహా విమర్శల రాజకీయానికి దూరంగా ఉంటోంది అని అంటున్నారు. ఇక జనసేన 2029 ఎన్నికల మీదనే తన చూపు నిలిపింది అని అంటున్నారు. వచ్చే ఎన్నికల్లో ఎక్కువ సీట్లు పొత్తులో భాగంగా కోరాలీ అంటే ముందు పార్టీగా బలపడాల్సిన అవసరం ఉందని జనసేన నమ్ముతోంది. పార్టీకి బూత్ లెవెల్ నుంచి క్యాడర్ అలాగే ద్వితీయ తృతీయ శ్రేణి నేతలతో పాటు నియోజకవర్గాన్ని నడిపించే బలమైన నాయకత్వం ఉంటే కచ్చితంగా ఎక్కువ సీట్లు తీసుకోవచ్చు అని భావిస్తోంది. వచ్చే ఎన్నికలు జనసేనకు ఒక విధంగా కీలకం అని అంటున్నారు. ఎక్కువ సీట్లు తీసుకుని 2024 మాదిరిగానే సెంట్ పర్సెంట్ స్ట్రైక్ రేట్ తో గెలిస్తే కచ్చితంగా ఆ తరువాత ఏర్పడే ప్రభుత్వంలో ముఖ్యమైన పాత్ర పోషించేందుకు వీలు ఉంటుందని కూడా ఆలోచిస్తోంది అని అంటున్నారు. మొత్తానికి జనసేన దీర్ఘ కాలం ఆలోచనలు చేస్తోంది. అందుకే సైలెంట్ గానే పవన్ తన పని ఏంటో చేసుకుని పోతున్నారు అని అంటున్నారు.

ఉలవపాడులో పునాస మామిడికి డిమాండ్

ఒంగోలు, : ఏపీలో ఉలవపాడు మామిడి రైతుల పంట పండింది. ఈ సీజన్‌లో దొరికే పునాస రకం మామిడితో భారీ లాభాలు అందుకుంటున్నారు. ఈసారి కేజీ కాయలు రూ.50 వరకు పలుకుతున్నాయి.. దీంతో రైతులు ఆనందంలో ఉన్నారు. ఈ నెలలో ఓనం పండగ కూడా ఉండటంతో మామిడి కాయలకు ఇంకా మంచి ధర వస్తుందని రైతులు ఆశిస్తున్నారు. ఈ ఏడాది కాస్త లాభాలు వస్తాయని చెబుతున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో ప్రకాశం జిల్లా ఉలవపాడు మామిడి కాయలు బాగా ఫేమస్. బంగినపల్లి, రసాలు సహా పలు రకాల మామిడి కాయలు సీజన్‌లో దొరుకుతాయి. మార్చి నెలలో సీజన్ మొదలైతే.. జూన్ వరకు కొనసాగుతుంది. ప్రతి ఏటా సీజన్ ముగిశాక కూడా మామిడి రైతులు పునాస రకం కాయల ద్వారా ఆదాయం పొందుతున్నారు. కొన్నేళ్లుగా పునాస కాయలకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో రైతులు ఆందోళనలో ఉన్నారు. ఈ ఏడాది మాత్రం అలా కాదు.. పునాస కాయల ధరలు దుమ్మ రేపుతున్నాయి.. భారీగా లాభాలు వచ్చే అవకాశం ఉందంటున్నారు.ప్రకాశం జిల్లా గుడ్లూరు, ఉలవపాడు మండలాలు సహా అన్ని చోట్లా కలిపి పునాస మామిడిని ఐదువేల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ప్రధానంగా బంగినపల్లి, రసాలు, బెంగళూరు రకం కాయల సీజన్ తర్వాత.. జులై, ఆగస్టు నెలల్లో పునాస పంట చేతికి వస్తుంది. నాలుగైదు రోజులుగా ఈ పునాస రకం మామిడి కాయలకు మార్కెట్‌లో గిరాకీ పెరిగింది. కేజీ రూ.50 వరకు పలుకుతోంది.. టన్ను రూ.50వేల వరకు ఉంది. గుడ్లూరు



మండలంలో ప్రతి రోజూ నాలుగు టన్నలు వరకు కాయలు చెన్నై, బెంగళూరు సహా ఇతర ప్రాంతాలకు ఎగుమతి అవుతున్నాయి. ఉలవపాడుకు ఈ కాయల్ని తీసుకొచ్చి ఇతర రాష్ట్రాలకు లారీల ద్వారా పంపిస్తున్నారు.ఈ పునాస మామిడి కాయలు కేరళంలో నిర్వహించే ఓనం పండగకు వినియోగిస్తుంటారు. అందుకే కేరళం రాష్ట్రానికి ఎగుమతులు ఎక్కువగా పునాస కాయల్ని ఎగుమతి చేస్తుంటారు. ఆగస్టు నెలాఖరులో ఈ పండగ ఉండటంతో.. కాయల ధర మరింత పెరిగే అవకాశం ఉందని, లాభాలు వస్తాయని రైతులు ఆనందంలో ఉన్నారు. ఈ ఏడాది బంగినపల్లి దిగుబడి బావుంది.. కానీ ధరలు మాత్రం లేవు. సీజన్ ముగిసే సమయంలో టన్ను రూ.60వేలు కూడా పలకలేదు. దీంతో రైతులు పెట్టుబడులు కూడా రాలేదని నిరాశ చెందారు.. ఈసారి పునాస రకం మామిడి కాయలకు మంచి ధర రావడంతో ఆ నష్టాల నుంచి కాస్త బయటపడతామని చెబుతున్నారు.

వైసీపీలో సాహూ ఆన్ డ్యూటీ..

విజయవాడ: వైసీపీ అధినేత వైఎస్ జగన్ వచ్చే ఎన్నికలలో గెలుపు కోసం ఎన్నికల వ్యూహకర్తను మార్చినట్లు తెలిసింది. కపిల్ సాహును ఆయన నియమించుకున్నారని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. జగన్ పర్యటనలను డిజైన్ చేయడంతో పాటు ఇప్పటికే నియోజకవర్గాల వారీగా నివేదికలను కపిల్ సాహు టీం జగన్ కు అందిస్తున్నట్లు సమాచారం. అందుకే జగన్ ఈసారి ఎన్నికల్లో తమదే గెలుపు అన్న ఆత్మవిశ్వాసంతో ఉన్నారని పార్టీ నేతలు చెబుతున్నారు. కపిల్ సాహు టీం ఇప్పటికే ఏపీ రాజకీయాలపై ఫోకస్ పెట్టిందని అంటున్నారు. జగన్ ఎక్కడకు వెళ్లినా విపరీతమైన జనం రావడం, టూర్ ఆలస్యమవ్వడం వ్యూహకర్త వ్యూహంలో భాగమేనని అంటున్నారు. అయితే ఈ పేరు అధికారికంగా బయటకు రాకపోయినా అనధికారికంగా కపిల్ సాహు డ్యూటీలోకి దిగినట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. టీవీకే అధినేత విజయ్ ఎన్నికల వ్యూహకర్త గా కపిల్ సాహు వ్యవహరించారు. ఆయన ప్రముఖ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ బృందంలో పనిచేసి, ఆ తర్వాత సొంతంగా 'పొలిటికల్ కన్సల్టింగ్ డొమైన్' అనే సంస్థను ఏర్పాటు చేసి విజయ్ పార్టీ టీవీకే విజయం కోసం పనిచేశారు.

జనాలు ఓట్లు రాలుస్తాయా..?

విజయవాడ, : వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి పర్యటనలు ఎప్పుడూ రాజకీయంగా చర్చనీయాంశంగానే మారుతుంటాయి. ఆయన ఎక్కడికి వెళ్లినా పెద్ద ఎత్తున ప్రజలు కనిపించడం సహజమే. గతంలో పార్టీ నాయకులు ప్రత్యేకంగా జనసమీకరణ చేపట్టేవారనే విమర్శలు వినిపించేవి. అయితే ఇప్పుడు పరిస్థితి మారిందని వైసీపీ నాయకులు చెబుతున్నారు. జగన్ పర్యటనలకు ప్రజలు స్వచ్ఛందంగా వస్తున్నారని, ఎవరినీ ప్రత్యేకంగా తీసుకురావాల్సిన అవసరం లేదని వారు వాదిస్తున్నారు. ఇటీవల శ్రీకాకుళం తూర్పుగోదావరి జిల్లాల్లో జరిగిన పర్యటనల్లో కనిపించిన జనసందోహాన్ని ఇందుకు ఉదాహరణగా చూపిస్తున్నారు.అయితే ఈ పరిస్థితిని మరో కోణంలో కూడా రాజకీయ విశ్లేషకులు పరిశీలిస్తున్నారు. పెద్ద ఎత్తున జనాలు రావడం రాజకీయంగా బలం చూపించినా, భద్రతా పరంగా మాత్రం సవాళ్లు పెంచుతుందని వారు అభిప్రాయపడుతున్నారు. భారీగా ప్రజలు చేరడం వల్ల తొక్కిసలాటలు, ఆస్తి నష్టం లేదా అనుకోని ఘటనలు జరిగే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. అలాంటి సంఘటనలు భవిష్యత్తులో రాజకీయంగానే కాకుండా చట్టపరంగానూ ఇబ్బందులు తీసుకురావచ్చని అంచనా వేస్తున్నారు.ఇటీవల తూర్పుగోదావరి జిల్లాలో జరిగిన పర్యటన సందర్భంగా ఒక మహిళకు చెందిన దుకాణం దెబ్బతినడం, పొగాకు బేళ్లపై కొందరు ఎక్కి తొక్కడం వంటి ఘటనలు చర్చకు వచ్చాయి. అలాగే శ్రీకాకుళం జిల్లాలో మహిళా ఎస్సై విధులు నిర్వహిస్తున్న సమయంలో జరిగిన తోపులాట కూడా వివాదాస్పదమైంది. ఈ సంఘటనలకు సంబంధించిన వీడియోలు, వివరాలను అధికార వర్గాలు ప్రత్యర్థి పార్టీ నాయకులు నమోదు చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.గతంలో గుంటూరు జిల్లాలో జరిగిన మరో ఘటన కూడా తరచూ ప్రస్తావనకు వస్తోంది. ఒక పార్టీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించేందుకు జగన్ వెళ్లిన సమయంలో జరిగిన రద్దీలో మరో కార్యకర్త వాహనం కింద పడి ప్రాణాలు కోల్పోయిన సంఘటనపై కేసు నమోదైంది. ఇలాంటి సంఘటనలు రాజకీయ కార్యక్రమాల్లో భద్రత ఎంత ముఖ్యమో గుర్తు చేస్తున్నాయి.ఇదే తరహా ఘటనలు దేశంలోని ఇతర రాష్ట్రాల్లో కూడా చోటుచేసుకున్నాయి. తమిళనాడులో విజయ్ నిర్వహించిన భారీ ర్యాలీ సందర్భంగా తొక్కిసలాట జరిగి పలువురు ప్రాణాలు కోల్పోయిన విషయం దేశవ్యాప్తంగా చర్చకు వచ్చింది. అలాగే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర సమయంలో కూడా భారీ జనసందోహం కారణంగా కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయి. బీహార్ లో ప్రశాంత్ కిశోర్ పాదయాత్ర సందర్భంగా భద్రతా సమస్యలు వెలుగులోకి వచ్చాయి.ఈ పరిణామాల నేపథ్యంలో రాజకీయ సభలు, ర్యాలీలు, పాదయాత్రల నిర్వహణలో భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే కార్యక్రమాలపై ప్రభుత్వం, పోలీసులు మరింత అప్రమత్తంగా వ్యవహరించే అవకాశముంది. భవిష్యత్తులో జగన్ చేపట్టే పాదయాత్ర లేదా ఇతర భారీ కార్యక్రమాలకు అనుమతులు, భద్రతా నిబంధనల విషయంలో మరింత కఠినమైన షరతులు విధించే అవకాశం ఉందనే



అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయ బలం చూపించడమే కాకుండా ప్రజల భద్రతను కాపాడటం కూడా అన్ని పార్టీల ప్రధాన బాధ్యత అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

జైలు కెళ్తే టిక్కెట్ గ్యారంటీ

వైసీపీలో ఇపుడు కొత్త చర్చ సాగుతోంది. పార్టీ కోసం జనంలో ఉండి పోరాడామని ఎవరు చెప్పినా దానికి అధికారిక పత్రం ఏమి ఉంటుంది అన్నదే అంతా అనుకుంటారు. అదే ఏదో విధంగా జనంలోకి వచ్చి పోరాటాలు చేస్తే ఆ మీదట ఎటూ పోలీసులు కేసు కడతారు, అలా అరెస్టు అయి జైలు పాలు అయితే అది నేరుగా అధినాయకత్వం దృష్టిలోకి వెళ్తుందని తప్పకుండా అలాంటి వారికే టికెట్ దక్కుతుందని అంటున్నారు. వైసీపీలో ఈ అరెస్టులు జైళ్ళు ఇలా ఎంతో మంది నాయకులు గత రెండేళ్ళుగా ఎదుర్కొంటూ వచ్చారు, ఇపుడు మరింత మంది జైలులో ఉన్నారు, ఇంకొంతమంది జైలుకు వెళ్ళే బాటలో ఉన్నారని అంటున్నారు. వైసీపీ నేతలు ఎవరైనా అరెస్టు అయితే ఆ పార్టీ అధినాయకత్వం నుంచి భారీ రియాక్షన్ వస్తోంది. నేరుగా జగన్ ట్వీట్ చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం మీద విమర్శలు కూడా అందులో చేస్తున్నారు. అంతే కాదు వారికి పరామర్శలు ఆ మీదట భారీ ప్రచారం వంటివి వెంటవెంటనే జరిగిపోతున్నాయి. ఇటీవల కాలంలో చూసుకుంటే శ్రీకాకుళం జిల్లాలో మాజీ మంత్రి సీదరి అప్పలరాజు అరెస్టు అయితే జగన్ పరామర్శకు జైలు దాకా వెళ్ళి వచ్చారు. ఆ తరువాత కర్నూలు జిల్లాకు చెందిన ఎమ్మెల్యే విరూపాక్షని అరెస్టు చేశారు. ఇపుడు శ్రీకాకుళంలో ఆముదాలవలస ఇంచార్జి చింతాడ రవి కుమార్ ని అరెస్టు చేశారు. దీంతో వైసీపీ నేతలు అంతా ఆయనకు సంఘీభావం ప్రకటించారు. అధినాయకత్వం కూడా దీని మీద ఘాటుగా స్పందించింది. ఆముదాలవలస అంటే మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అందరికీ గుర్తుకు వస్తారు. అలాంటి చోట 2024 ఎన్నికల తరువాత వైసీపీ అధినాయకత్వం చేసిన మార్పులలో భాగంగా యువ నేత అయిన చింతాడ రవికుమార్ కి ఇంచార్జి బాధ్యతలు అప్పగించింది. ఆయన నాటి నుంచి పార్టీని యాక్టివ్ గా చేస్తున్నారు. జగన్ తాజా శ్రీకాకుళం పర్యటనలో ఆయన భారీ జనాలతో తరలి వచ్చారు. ఈ సందర్భంగానే మహిళా ఎస్సైతో జరిగిన గొడవలో ఆయనను అరెస్టు చేశారు. ఇక ఇపుడు ఆయనకు ఆముదలవలస టికెట్ ఖరారు అయినట్లే అని అంటున్నారు. మరో వైపు భూ కబ్జా ఆరోపణల మీద మాజీ స్పీకర్ కుటుంబం ఇబ్బందులు పడుతోంది. దాంతో కూడా చింతాడ రవి కుమార్ కి కలసి వచ్చింది అని అంటున్నారు.

రాష్ట్రంలో కొత్త జిల్లా పరిషత్‌లు



విశాఖపట్టణం, , కొత్త జిల్లా పరిషత్‌లను ఏర్పాటు చేసేందుకు ఏపీ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలలో కొత్త జిల్లా పరిషత్‌లు ఏర్పాటు చేసే ఆలోచనలో ఉంది. ప్రస్తుత జిల్లా పరిషత్‌ల పదవీకాలం ఈ నెలాఖరుతో ముగియనుంది. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే కొత్త జిల్లా పరిషత్‌లు ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలిసింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్త జిల్లా పరిషత్‌లు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఈ నెలాఖరు నాటికి ప్రస్తుత జిల్లాపరిషత్ సభ్యుల పదవీకాలం పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో పదవీకాలం పూర్తి అయిన తర్వాత కొత్త జిల్లాపరిషత్‌లు ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. కొత్త జిల్లా పరిషత్‌ల ఏర్పాటుపై రాష్ట్రంలోని అన్ని జిల్లా పరిషత్ సీఈవోలతో ప్రభుత్వం సమావేశం కానుంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే, రాబోయే నెలల్లో కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో కొత్త జిల్లా పరిషత్‌లను ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలిసింది. వైసీపీ ప్రభుత్వం జిల్లా పరిషత్ ఎన్నికల తర్వాత, 2022 ఏప్రిల్‌లో కొత్త జిల్లాలను ఏర్పాటు చేసింది. అయితే, పరిపాలనాపరమైన ఇబ్బందులను నివారించడానికి, అప్పటికే ఎన్నికైన జిల్లా పరిషత్ మండళ్లు.. ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన తమ కార్యకలాపాలను కొనసాగించాయి. కొత్తగా ఏర్పడిన జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులు ఇప్పటికీ ఉమ్మడి జిల్లా పరిషత్ సమావేశాలకు హాజరవుతున్నారు.మరోవైపు కొత్త జిల్లాల కోసం ప్రత్యేక జిల్లా పరిషత్‌లను ఏర్పాటు చేసి, వాటికి ప్రత్యేక కార్యాలయ భవనాలను సమకూర్చాలని ప్రస్తుత ప్రభుత్వం ఆలోచిస్తోంది. విశాఖపట్నం జిల్లా పరిషత్ మూడు జిల్లా పరిషత్‌లుగా.. విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజుగా విభజించనున్నారు. అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో కొత్త జిల్లా పరిషత్ కార్యాలయాలను ఏర్పాటు చేయనున్నారు. విశాఖపట్నం జిల్లా పరిషత్ కార్యాలయం మాత్రం ప్రస్తుతం ఉన్న భవనం నుంచే తన కార్యకలాపాలను కొనసాగిస్తుంది.విశాఖపట్నం జిల్లా పరిషత్‌కు చెందిన ఓ సీనియర్ అధికారి వెల్లడించిన వివరాల ప్రకారం.. ప్రస్తుతం ఉన్న ఉద్యోగులలో సుమారు 60 శాతం మందిని 24 మండలాలు కలిగిన అనకాపల్లి జిల్లాకు, 30 శాతం మందిని 11 మండలాలు కలిగిన అల్లూరి సీతారామరాజు జిల్లాకు కేటాయించే అవకాశాలు ఉన్నాయి. మిగిలిన 10 శాతం మందిని కేవలం నాలుగు మండలాలు మాత్రమే ఉన్న విశాఖపట్నం జిల్లాకు కేటాయించే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు అనకాపల్లి , అల్లూరి సీతారామరాజు జిల్లాల యంత్రాంగాలు ఇప్పటికే కొత్త జిల్లా పరిషత్ కార్యాలయాల కోసం తగిన భవనాలను, స్థలాలను గుర్తించాయి.లోకల్ బాడీ ఎన్నికల తర్వాత కేబినెట్‌మంత్రులు మౌనంగా ఉంటే సహించేది లేదని సీఎం చంద్రబాబు తేల్చి చెప్పారు. ముఖ్యంగా టీడీపీ మంత్రులకు ఆయన ఈ విషయంలో ఇప్పటికే చాలా సార్లు హెచ్చరికలు జారీ చేశారు. అయినప్పటికీ చాలా మంది మంత్రులు మౌనంగా ఉండడం.. కనీసం పన్నెత్తు విమర్శ కూడా చేయకపోవడంతో సీఎం మరోసారి వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఉదయమే టెలీ కాన్ఫరెన్సు నిర్వహించిన సీఎం చంద్రబాబు.. మంత్రులకు వారి బాధ్యతలను గుర్తు చేసినట్టు తెలిసింది.ఫైళ్ల క్లియరెన్సు, శాఖలపై పట్టు విషయంలో రెండున్నరేళ్లు అవుతున్నా.. ఇప్పటికీ ఐదుగురు టీడీపీ మంత్రులు పట్టు పెంచుకోలేక పోయారని చంద్రబాబు తేల్చి చెప్పారు. ఇక, ప్రత్యర్థులు చేస్తున్న దాడిని ఎదుర్కొనడంలో దాదాపు సగం మంది మౌనంగానే ఉంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఇంకా.. ప్రతి విషయాన్నీ తాను చెప్పాలంటే కుదరదని.. ఇక నుంచి అయినా.. మిషన్ మోడ్‌తో పనిచేయాలని సూచించారు. ప్రత్యర్థులు రెచ్చిపోతున్నా.. మంత్రులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు.ఇక, స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మంత్రులకు బాధ్యతలు ఎక్కువగా ఉంటాయని చంద్రబాబు పేర్కొన్నారు. ఒక్క చోట కూడా.. కూటమి పార్టీలు ఓటమి చవి చూడకూడదని స్పష్టం చేశారు. ఎవరూ అలసత్వం ప్రదర్శించవద్దన్నారు. అదే సమయంలో మీడియా ముందుకు రావడం.. ప్రజలకు మంచిని వివరించడం చేయాలని చెప్పారు. ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నా.. దాని తాలూకు ఫలితం ఓట్ల రూపంలో మారకపోతే.. ఎలాంటి ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు.తానే స్వయంగా మంత్రుల పనితీరును పరిశీలించనున్నట్టు సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. జిల్లాల ఇంచార్జ్ మంత్రులు.. అసలు జిల్లాల్లో పర్యటించడం లేదని తనకు నివేదికలు అందాయన్నారు. ముఖ్యంగా అంతర్గత పోరును తగ్గించాలని చెబుతున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. ఇది సరికాదన్న ఆయన 'పనితీరు మెరుగు పరుచుకోని వారు.. ఆలోచన చేసుకోవాలి" అని పరోక్షంగా హెచ్చరించారు. వచ్చే స్థానిక ఎన్నికల తర్వాత.. ఫలితాన్ని బట్టి మార్పులు ఉండే అవకాశం ఉందని ఆయన పరోక్షంగా మంత్రి వర్గ ప్రక్షాళనపై సంకేతాలు ఇచ్చేశారు.

ఆలీ రాజకీయాలు ఎందుకు వదిలేశాడు



గుంటూరు, , తెలుగు సినిమా నటులు రాజకీయాలు చేయడం ఎప్పట్నుంచో ఉన్నదే. కానీ ఈ మధ్య పరిస్థితులు మారిపోయాయి. సినిమాలు వేరు, రాజకీయాలు వేరు అని చూడట్లేదు జనం. సినిమా వాళ్లు రాజకీయాల్లోకి వస్తే.. ఆ ప్రభావం వారి సినిమాల మీదా పడుతోంది. ఇలా కెరీర్‌ను దెబ్బ తీసుకున్న వాళ్లలో ఆలీ కూడా ఒకరు. ఆయన చాలా ఏళ్ల పాటు తెలుగుదేశం పార్టీలో ఉన్నారు. తర్వాత తన మిత్రుడు పవన్ కళ్యాణ్ పెట్టిన జనసేనలోకి వస్తారని అనుకుంటే.. అనూహ్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారు. వైసీపీ గెలిచాక ఒక పదవిలో ఉన్న ఆయన.. ఆ పార్టీ ఓడిపోయాక రాజకీయాల నుంచి వైదొలిగారు. ఇకపై మళ్లీ రాజకీయాల్లోకి వచ్చేదే లేదంటున్నారు. మరి రాజకీయా పట్ల ఎందుకు విముఖత పెంచుకున్నారు అని ఒక ఇంటర్వ్యూలో అడిగితే.. ఆలీ సమాధానం చెప్పారు. తాను మొదట పనిచేసిన పార్టీ పట్ల తన అసంతృప్తిని బయటపెట్టుకున్నారు. రాజకీయాల వల్ల సినిమా కెరీర్ దెబ్బ తిన్న విషయాన్ని అంగీకరించారు.'నేనెప్పుడూ రాజకీయాల్లోకి రావాలని అనుకోలేదు. 1999లో ఒక పార్టీ వాళ్లు నన్ను తీసుకెళ్లి ఆ పార్టీ కండువా కప్పారు. దాదాపు 20 ఏళ్ల పాటు ఆ పార్టీలో ఉన్నాను. ఐతే నాకు ఎలాంటి గుర్తింపు లభించలేదు. కేవలం ఐదేళ్లకోసారి ఎన్నికలు వచ్చినపుడు నన్ను ఉపయోగించుకోవడం, తర్వాత వదిలేయడం.. ఇదే జరిగింది. మనల్ని వాళ్లు గుర్తించనపుడు, మనల్ని అవసరానికి వాడుకుని వదిలేస్తున్నపుడు మన సమయాన్ని వాళ్ల కోసం ఎందుకు వేస్ట్ చేయడం అనిపించింది. సినిమాలను పక్కన పెట్టి, టైం పెట్టి ఇలా కష్టపడడం ఎందుకు అనిపించింది. అందుకే ఆ పార్టీ నుంచి పక్కకు వచ్చేశాను. తర్వాత ఇంకో పార్టీలోకి వెళ్లాను. అక్కడా పని చేశాను. మళ్లీ అది కూడా వద్దనిపించింది. మనకు తిండి పెట్టింది, ఇంతవాడిని చేసింది సినిమా. రాజకీయాల కోసం సినిమాలను ఎందుకు వదులుకోవాలి. ఈ కెరీర్‌ను ఎందుకు దెబ్బ తీసుకోవాలి అనిపించింది. అందుకే రాజకీయాల నుంచి పూర్తిగా బయటికి వచ్చేశాను. ఇకపై మళ్లీ ఆ రంగంలోకి వెళ్లను'' అని ఆలీ తేల్చి చెప్పాడు.రఫ్పా..రఫ్పా మిస్సింగ్‌వైసీపీ అధినేత జగన్ పర్యటనల్లో భాగంగా ఇటీవల కాలంలో 'రప్పా-రప్పా' డైలాగులు తరచుగా వినిపించేవి. రప్పా-రప్పా అని రాసున్న బ్యానర్లు, ప్లకార్డులు కూడా దర్శనమిచ్చాయి. అయితే.. ఇవి సమాజాన్ని రెచ్చగొట్టేలా ఉండడం.. రౌడీయిజాన్ని పెంచేలా ఉండడంతో పోలీసులు ఈ వ్యాఖ్యలు సహా.. ఈ బ్యానర్లను కట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకున్నారు. దీంతో ఇటీవలి జగన్ పర్యటనల్లో రప్పా-రప్పా బ్యానర్లు మాయమయ్యాయి. వీటి స్థానంలో కొత్తవి చోటు చేసుకున్నాయి.ఇటీవల వైసీపీ మాజీ మంత్రి సీదిరి అప్పలరాజును పరామర్శించేందుకు జగన్ శ్రీకాకుళం వెళ్లారు. ఈ సమయంలో కూడా రప్పా-రప్పా బ్యానర్లు కనిపించలేదు. యువత కూడా.. రప్పా-రప్పా అని రాసున్న ప్లకార్డులను ప్రదర్శించలేదు. ఇక, తాజాగా బుధవారం మాజీ సీఎం తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లిలో పర్యటించారు. పొగాకు రైతులకు మద్దతు ధరలు రావడం లేదని, ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ.. రైతులను పరామర్శించేందుకు తాడేపల్లి నుంచి ఆయన దేవరపల్లికి చేరుకున్నారు.ఈ సమయంలో భారీగా కార్యకర్తలు, మహిళలు జగన్ పర్యటనకు వచ్చారు. ఈ సమయంలో రప్పా-రప్పా బ్యానర్ల స్థానంలో వినూత్నంగా బ్యానర్లు కనిపించాయి. "నువ్వే మా రారాజు. నువ్వే మా దేవుడు. నీతోనే మేం నడుస్తాం." అని రాసున్న ప్లకార్డులను పలువురు మహిళలు, యువత కూడా ప్రదర్శించారు. మరోవైపు.. పోలీసులు గట్టి భద్రతను కల్పించారు. తొలుత అనుమతి లేదని చెప్పినా.. చివరి నిమిషంలో అనుమతి ఇచ్చారు. నేరుగా దేవరపల్లికి హెలికాప్టర్‌లో వెళ్లిన జగన్ రైతులతో ముఖాముఖి నిర్వహించారు.ఈ సమయంలో పెద్ద ఎత్తున చేరుకున్న కార్యకర్తలు.. జగన్ దేవుడంటూ.. కొనియాడారు. ఆయన పాలన తిరిగి వస్తుందని రాసి ఉన్న బ్యానర్లు పట్టుకుని కనిపించారు. అయితే.. మరోవైపు రప్పా-రప్పా అని రాసి ఉన్న ప్లకార్డులు కానీ, బ్యానర్లు కానీ కనిపిస్తాయేమోనని పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ బ్యానర్లు, ప్లకార్డులు కనిపిస్తే.. సదరు వ్యక్తులను అరెస్టు చేసేందుకు ప్రత్యేక టీంను రంగంలోకి దింపారు. కానీ .. పోలీసుల ఎఫెక్ట్‌తో రప్పా-రప్పా బ్యానర్లు కనిపించకపోవడం గమనార్హం.

జగన్ లాయల్టీ కార్డ్...



విజయవాడ, : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనుసరిస్తున్న శైలి హాట్ టాపిక్‌గా మారింది. క్రిమినల్ ఆరోపణలు , కేసులు ఎదుర్కొంటున్న స్వపక్ష నాయకులు, నేరుగా బాధితులను పరామర్శించడానికి బదులుగా, నిందితులు లేదా కేసుల్లో చిక్కుకున్న తన సొంత పార్టీ నాయకులకు బహిరంగ మద్దతు తెలపడం చర్చనీయాంశంగా మారింది. మాజీ మంత్రి సీదరి అప్పలరాజు, తమ్మినేని సీతారం, ముస్తఫా, విరూపాక్షి అలాగే పలువురు సోషల్ మీడియా కార్యకర్తల అరెస్టుల సందర్భాలలో జగన్ ప్రదర్శించిన వైఖరి దీనికి ప్రత్యక్ష ఉదాహరణగా నిలిచింది. ఇది రాజకీయ అవగాహన లేక చేస్తున్న పని కాదని, దీని వెనుక అత్యంత పక్కాగా లెక్కించిన పొలిటికల్ క్యాలిక్యులేషన్ ఉందనేది ఎక్కువ మంది అభిప్రాయం. ఈ వ్యూహంలో మొదటి , అత్యంత ప్రధానమైన అంశం క్యాడర్‌కు లాయల్టీ సిగ్నల్ ఇవ్వడం. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తీవ్రమైన చట్టపరమైన, పోలీసు ఒత్తిళ్లను ఎదుర్కొంటున్న తమ పార్టీ కార్యకర్తలకు మీ వెనుక నేనున్నాను అనే కొండంత అభయాన్ని అందించడం ద్వారా పార్టీ క్యాడర్ చెల్లాచెదురు కాకుండా జగన్ కాపాడుకుంటున్నారు. విపక్షంలో ఉన్నప్పుడు అధినేతే తమ రక్షణకు నిలబడకపోతే ద్వితీయ శ్రేణి నాయకత్వం, గ్రౌండ్ లెవల్ శ్రేణులు ఉత్సాహం కోల్పోతాయి. తప్పు ఒప్పనేది పక్కనబెడితే, నా మనుషుల కోసం నేను ఎంతటి రాజకీయ ఒత్తిడికైనా ఎదురెళ్తాను అనే భావనను క్యాడర్‌లో నూరిపోయడం ద్వారా పార్టీ నిర్మాణం పడిపోకుండా ఆయన వ్యూహాత్మక రక్షణ కవచం నిర్మిస్తున్నారు.అలాగే రెడ్ బుక్ రాజ్యాంగం, రాజకీయ కక్షసాధింపు అనే కౌంటర్ నరేటివ్‌ను సెట్ చేయడం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి తమ పార్టీ నేతలను రాజకీయ కక్షసాధింపుతోనే కేసుల్లో ఇరికిస్తున్నారని ప్రచారం చేయడం జగన్ వ్యూహంలో భాగం. ఏ కేసు వచ్చినా, దానిని తీవ్రమైన నేరంగా చూడకుండా పాలనా యంత్రాంగం, పోలీసు వ్యవస్థల దుర్వినియోగంగా వర్గీకరించడం ద్వారా కేసు తీవ్రతను తగ్గించే యత్నం చేస్తున్నారు. తద్వారా నిందితుడిని నిందితుడిగా కాకుండా రాజకీయ బాధితుడిగా ప్రజల్లో ప్రొజెక్ట్ చేసేందుకు వైఎస్సార్‌సీపీ మీడియా , సోషల్ మీడియా వేదికలను వినియోగిస్తున్నారు.అదే సమయంలో బిసి, సామాజికవర్గ సమీకరణల రక్షణ కూడా చూస్తున్నారు. సీదరి అప్పలరాజు కేసునే ఉదాహరణగా తీసుకుంటే, ఆయన్ను ఉత్తరాంధ్ర బిసి నేతగా ప్రొజెక్ట్ చేస్తూ ప్రభుత్వం బిసిలపై వేధింపులకు దిగుతోందనే కార్డ్‌ను ప్రయోగించారు. తద్వారా మూల నేరం లేదా కేసులోని అసలు నిజానిజాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించి, దానిని సామాజిక వర్గాల పోరుగా లేదా అధికారిక దమనకాండగా మార్చడంలో జగన్ రాజకీయవ్యూహాలు పన్నుతున్నారు. ఇలాగే అంబటి రాంబాబు, విరూపాక్షి వంటి నేతల విషయంలోనూ జరిగింది. ఇటువంటి ఎత్తుగడలు తాత్కాలికంగా కోర్టులు లేదా మీడియా ఇచ్చే సమాధానాలకు అతీతంగా, వారి సొంత ఓటు బ్యాంకులో మా నేతను తొక్కుతున్నారు అనే సెంటిమెంట్‌ను రగిలిస్తాయి.అయితే, ఈ రాజకీయ లెక్కల్లో ఉన్న అత్యంత ప్రమాదకరమైన మైనస్ పాయింట్ న్యూట్రల్ ఓటర్లలో తీవ్రమైన ప్రతికూలత . సామాన్య ప్రజలు, మధ్యతరగతి , విద్యాధికులు న్యాయం వైపు లేదా బాధితుల వైపు నిలబడటాన్ని ఆశిస్తారు. తప్పు చేసిన వారికి, లేదా హిట్ అండ్ రన్ కేసుల్లో రక్షణగా నిలిచారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి పార్టీ అధినేతే స్వయంగా వెళ్ళి అండగా నిలవడం సమాజానికి తప్పు సంకేతాలు పంపుతుందని, నేరస్థులకు రాజకీయం అభయహస్తం ఇస్తోందనే భావన బలపడుతుందని అధికార పార్టీ విమర్శిస్తోంది. వైఎస్ జగన్ చేస్తున్న ఈ రాజకీయ కసరత్తు అంతా తమ కోర్ ఓటు బ్యాంక్ , క్యాడర్ రీటెన్షన్ కోసమే. న్యూట్రల్ ఓటర్ల ఆగ్రహం కంటే, పార్టీ శ్రేణులు భయపడి పక్కకు తప్పుకోకుండా ఉండటమే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైఎస్సార్‌సీపీకి అత్యంత కీలకమైన మనుగడ ప్రశ్నగా ఆయన భావిస్తున్నారు. తన మనుషుల కోసం నిలబడే నేతగా గుర్తింపు తెచ్చుకోవాలనే జగన్ మార్క్ హై-స్టేక్స్ పొలిటికల్ గేమ్‌లో ఇది ఒక భాగమే తప్ప, ఆయనకు రాజకీయ జ్ఞానం లేక చేస్తున్న పొరపాటు మాత్రం కాదని అనుకోవచ్చు.

శ్రీశైలం జలాశయానికి కొనసాగుతున్న వరద



ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద నీటి ప్రవాహం స్థిరంగా కొనసాగుతోంది. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 43,580 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తుండగా, ఔట్ ఫ్లో 4,600 క్యూసెక్కులుగా నమోదైంది. శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం నీటిమట్టం 878.60 అడుగులకు చేరుకుంది. ప్రాజెక్టు పరిధిలోని కుడి జలవిద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుండగా, ఎడమ జలవిద్యుత్ కేంద్రంలో ఉత్పత్తిని నిలిపివేశారు.అనే అంశంపై స్టాలిన్‌కు రాజకీయ చరిత్ర ఉంది. విజయ్‌కు మాత్రం ఈ అంశంపై రాజకీయంగా కొత్త అధ్యాయం మొదలవుతోంది.అందుకే ఈ సమావేశానికి కేవలం "20 మంది ఎంపీలు వచ్చారు.. 37 మంది రాలేదు" అనే అంకెలతో చూడటం సరిపోదు. అసలు కథ.. ఎవరు వచ్చారు, ఎవరు రాలేదు.. ఎందుకు రాలేదు.. విజయ్ ఈ వేదికను తర్వాత ఎలా ఉపయోగించబోతున్నారు అన్నదే. స్టాలిన్ రాలేదు కాబట్టి విజయ్ ఓడిపోయారని చెప్పలేం. 20 మంది వచ్చారు కాబట్టి విజయ్ గెలిచారని కూడా చెప్పలేం. కానీ ఒక విషయం మాత్రం స్పష్టం. డీలిమిటేషన్ పోరాటం పాతదే.. దానిపై విజయ్ వేసిన రాజకీయ అడుగు మాత్రం కొత్తది.స్టాలిన్ దగ్గర ఈ అంశంపై అనుభవం ఉంది. విజయ్ దగ్గర కొత్త రాజకీయ ఉత్సాహం ఉంది. ఒకరి దగ్గర పోరాట చరిత్ర ఉంటే.. మరొకరు దానికి కొత్త రాజకీయ వేదికను నిర్మించాలనుకుంటున్నారు. అందుకే విజయ్ పిలుపు.. స్టాలిన్ దూరం అనేది కేవలం ఒక సమావేశం కథ కాదు.తమిళనాడు హక్కుల పేరుతో మొదలైన ఈ పోరు.. రేపటి తమిళ రాజకీయాల్లో నాయకత్వ పోరుగా మారుతుందా? డీలిమిటేషన్ సీట్లను మారుస్తుందో లేదో వేచి చూడాలి.

ఎండిపోతున్న పంటలు... ఎల్ నినో ప్రభావం..



ఒంగోలు, : మార్కాపురం జిల్లా కనిగిరి నియోజకవర్గంలో నిమ్మసాగు ఎక్కువగా ఉంది. మార్కాపురం, కనిగిరి, వైపాలెం, గిద్దలూరు, దర్శి, కొండేపి, కందుకూరు నియోజకవర్గాల్లో 4 వేల హెక్టార్లలో సాగుచేస్తుండగా.. కేవలం కనిగిరి ప్రాంతంలోనే 2 వేల హెక్టార్లు సాగు చేస్తున్నారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం నిమ్మసాగుపై చూయించింది. ఆగస్టు రెండో వారం వస్తున్నా ఇప్పటి వరకు చినుకు జాడ లేకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు పడకపోతే నిమ్మ చెట్లు ఎండిపోయే ప్రమాదం ఉంది.రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ప్రాంతం ఏదైనా ఉందంటే అది పశ్చిమ ప్రకాశమే.. ప్రస్తుత మార్కాపురం జిల్లా. వ్యవసాయం మినహా మరేయితర పరిశ్రమలు లేని ఏకైక జిల్లా మార్కాపురం. వ్యవసాయం కూడా కేవలం వర్షాల మీద మాత్రమే ఆధారపడాలి. వర్షాలు పడితేనే ఇక్కడ ప్రజలకు పంటలైనా, నీళ్లైనా.. ఏదైనా వర్షమే ఆధారం. ఎలాంటి పంట కాల్వలు లేని జిల్లా కూడా మార్కాపురమే! గతేడాది మొంథా తుఫాను పుణ్యమా అంట వర్షాలు కురవడంతో చెరువులు, కుంటలు నిండి నీటికి ఇబ్బంది లేకుండా ఉంది. కానీ, ఈ ఏడాది ఆగస్టు మొదటి వారం గడుస్తున్నా కనీసం చినుకు కూడా లేదు. ఈ ఎల్‌నినో ప్రభావం రైతులపై ఎక్కువగా పడింది.మార్కాపురం జిల్లాలో బోరు కింద పండించే పంటలు కంటే వర్షాల మీద ఆధారపడి పండేంచేవే ఎక్కువ. హార్టికల్చర్ కింద మాత్రం కనిగిరి, మార్కాపురం నియోజకవర్గాల్లో నిమ్మ సాగు మాత్రం కొన్ని ప్రాంతాల్లో ఉంది. ఇప్పుడు ఆ నిమ్మ సాగు కూడా ప్రమాదంలో పడింది. ఈ ప్రాంతం నుంచి బెంగళూరు, హైదరాబాద్‌కు నిమ్మకాయలు ఎక్కువగా ఎగుమతి అవుతుంటాయి. రోజుకు కొన్ని వందల బస్తాలను రైతులు ఎగుమతి చేస్తుంటారు.గతేడాది మొంథా తుఫాను తర్వాత చెప్పుకోదగ్గ వర్షాలు ఇప్పటి వరకు నమోదుకాలేదు. ఎండలు ఎక్కువగా నమోదు కావడం, వర్షాలు లేకపోవడంతో భూగర్భజలాలు అడుగంటాయి. దాంతో కనిగిరి వ్యవసాయ సబ్ డివిజిన్ పరిధిలోని నిమ్మ తోటలు ఎండిపోతున్నాయంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కనిగిరి, హనుమంతునిపాడు, వెలిగండ్ల, సీఎస్‌పురం, పామూరు, పీసీపల్లి మండలాల్లో రెండు వేల హెక్టార్లలో నిమ్మసాగు చేస్తున్నారు. ఏటా జూలై చివరి వారం నుంచి అయినా ఈ ప్రాంతంలో వర్షాలు నమోదయ్యేయి. కానీ ఈ ఏడాది ఇప్పటి వరకు చినుకు జాడే లేదు. దాంతో ఎండల ధాటికి నిమ్మకాయలు గిడసబారిపోతున్నాయి. కాయ పరిమాణం కూడా తక్కువగా ఉంటుంది. ఈ కారణంతో రూ. 80 నుంచి రూ. 100 పలకాల్సిన నిమ్మ ధర రూ. 50కు మించి పెరగడం లేదు. వర్షాలు పడకపోతే ఈ ఏడాది నిమ్మ చెట్లు పూర్తిగా ఎండిపోయే పరిస్థితికి వస్తాయంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

ఇక బెజవాడలో మెట్రో అడుగులు



విజయవాడ, : ఏపీ ప్రభుత్వం విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి కీలకమైన భూసేకరణకు తొలి అడుగు పడింది. ఏపీ మెట్రో రైలు కార్పొరేషన్ టీమ్ గన్నవరం ప్రాంతంలో పర్యటించింది. విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులో ఫేజ్-1 భాగంగా మొదటి కారిడార్ విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి గన్నవరం వరకు ప్లాన్ చేశారు. ఈ రూట్‌లో గన్నవరం దగ్గర నిర్మించాల్సిన మెట్రో స్టేషన్‌ల కోసం 1.35 ఎకరాలను భూమి అవసరం ఉందని గుర్తించారు అధికారులు.గన్నవరంలోనే హెచ్‌సీఎల్ పక్కనే ఎన్టీఆర్ వెటర్నరీ కాలేజీ లైవ్‌స్టాక్ యూనిట్ దగ్గర మొత్తం 61.15 ఎకరాల భూమి ఉంది. దీనిని మెట్రో డిపో నిర్మాణం కోసం సమీకరించాలని నిర్ణయించారు. ఈ భూముల సమీకరణకు సంబంధించి మెట్రోరైలు కార్పొరేషన్ ప్రతినిధులు గన్నవరం తహసీల్దార్, పంచాయతీ రాజ్, ఆర్‌అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్, ఇతర శాఖల అధికారులు పర్యటించారు. అక్కడ స్థానికంగా భూసేకరణ రైతుల వివరాలు, అక్కడి పరిస్థితులపై నివేదిక సమర్పించాలని రెవెన్యూ శాఖను కోరారు. అలాగే ప్రతిపాదిత భూముల్లో కొలతలు కూడా తీసుకున్నారు.విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్ట్‌లో భాగంగా మొదటి దశలో కారిడార్ 1ఏ పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి గన్నవరం వరకు ఉంది. 1బీ కింద పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి పెనమలూరు వరకు ప్లాన్ చేశారు. మొత్తం దూరం 38.40 కి.మీ కాగా.. ఈ ప్రాజెక్ట్ అంచనా వ్యయం రూ.11,009 కోట్లుగా ఉంది. భూసేకరణ కోసం రూ.1,152 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. రెండో దశలో భాగంగా విజజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి అమరావతి (రిజర్వాయర్ స్టేషన్) దూరం: 27.75 కి.మీ ప్రతిపాదించారు. విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్ట్ తొలిదశలో చేపట్టబోయే కారిడార్ 1ఏ, కారిడార్ 1బీ కింద కృష్ణా, ఎన్టీఆర్ రెండు జిల్లాల పరిధిలో 82.66 ఎకరాల భూమి అవసరమని గుర్తించారు. వీటిలో కృష్ణా జిల్లా పరిధిలో 70.95 ఎకరాలు, ఎన్టీఆర్ పరిధిలో 11.71 ఎకరాలు సేకరించాలని నిర్ణయించారు.మొదటి దశ కారిడార్ 1ఏ రూట్‌లో పండిట్ నెహ్రూ బస్ స్టేషన్, రైల్వే స్టేషన్ సౌత్ డ ఈస్ట్, బీసెంట్ రోడ్, సీతారాంపురం సిగ్నల్, మాచవరం డౌన్, పడవలరేవు, గుణదల, రామవరప్పాడు రింగ్, ప్రసాదం పాడు, ఎనికేపాడు, నిడమానూరు, శ్రీ చైతన్య కాలేజీ, గూడవల్లి, వేల్పూరు, కేసరపల్లి, గన్నవరం విమానాశ్రయం, గన్నవరం బస్టాండ్ వరకు మెట్రో స్టేషన్లు ప్లాన్ చేశారు. 1బీలో పండిట్ నెహ్రూ బస్ స్టేషన్, విక్టోరియా జూబ్లీ మ్యూజియం, ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం, టిక్కెల్ రోడ్డు, డీవీ మేనర్, బెంజ్ సర్కిల్, ఆటోనగర్ గేట్, అశోక్ నగర్, కృష్ణానగర్, కానూరు సెంటర్, తాడిగడప, పోరంకి, పెనమలూరు మీదుగా ప్లాన్ చేశారు.

అమరావతి, మావిగన్‌కు పెద్ద తేడా లేదా

విజయవాడ, : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం, రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ ప్రాజెక్టుల పురోగతిపై ఇటీవల నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన కీలక వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త చర్చకు తెరలేపాయి. అమరావతి అంటే కేవలం 29 గ్రామాల సముదాయం మాత్రమే కాదు.. విజయవాడ, గుంటూరు నగరాలతో అనుసంధానమైన సమగ్ర బృహత్ రాజధాని ప్రాంతం అంటూ చంద్రబాబు ఇచ్చిన స్పష్టత, అమరావతి బ్రాండ్‌ను పునర్నిర్మించే వ్యూహాత్మక అడుగుగా కనిపిస్తోంది. విజయవాడ-గుంటూరు-అమరావతిలను కలిపి ఒక మెగా మెట్రోపాలిటన్ రీజియన్‌గా తీర్చిదిద్దడమే ఏపీ భవిష్యత్ ఆర్థిక, సామాజిక దిశను నిర్దేశించే అసలైన మాస్టర్ ప్లాన్ అని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది.ఈ ప్రకటన వెనుక విస్తృతమైన రాజకీయ, నరేటివ్ పోరాటం దాగి ఉంది. గత కొద్దికాలంగా అమరావతి బ్రాండ్ ఇమేజ్‌ను తగ్గించేందుకు ప్రతిపక్ష వైఎస్సార్సీపీ నిరంతరం కౌంటర్ నెరేటివ్‌ను నడుపుతోంది. జగన్ మావిగన్ ప్రతిపాదన తెచ్చారు. మావిగన్‌లో మ అంటే మచిలిపట్నం..మిగతా రెండు విజయవాడ, గుంటూరు. ఇప్పుడు చంద్రబాబు చెప్పిన దాంట్లో మచిలీపట్నం లేదు.

తిరుపతి, నెల్లూరు జిల్లాల్లోనే ఓట్లు మిస్



విజయవాడ, : ఆంధ్రప్రదేశ్ రాజకీయ క్షేత్రంలో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ సంచలనం సృష్టిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 4.16 కోట్ల ఓటర్లలో ఏకంగా 44.89 లక్షల ఓటర్లు అంటే సుమారు 10.8 శాతం ఓటర్ల పేర్లను అధికారులు ముసాయిదా జాబితాలో అన్ కలెక్టబుల్ కేటగిరీ కింద తొలగించేందుకు సిద్ధం చేశారు. జులై 31న విడుదలైన ఈ ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకారం.. రాష్ట్రంలో ఓటర్ల సంఖ్య 3.71 కోట్లకు పడిపోవడం రాజకీయ వర్గాల్లో తీవ్ర అలజడి రేపుతోంది.ఈ భారీ ఓట్ల గల్లంతు వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తే.. 15.22 లక్షల మంది మరణించిన వారు కాగా, 22.99 లక్షల మంది శాశ్వతంగా నివాసం మారినవారు లేదా ఫారమ్‌లు సమర్పించని అన్ కలెక్టబుల్ కేటగిరీలో ఉన్నారు. మరో 7.37 లక్షల ఓట్లను ఒకే వ్యక్తికి వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న డూప్లికేట్ ఓట్లుగా అధికారులు వర్గీకరించారు. ముఖ్యంగా రాయలసీమ , కోస్తా జిల్లాల్లో ఓట్ల రద్దు అత్యధికంగా నమోదైంది. నెల్లూరు జిల్లాలో అత్యధికంగా 2.91 లక్షల ఓట్లు, తిరుపతి జిల్లాలో 2.88 లక్షలు, కర్నూలులో 2.74 లక్షలు, అనంతపురంలో 2.48 లక్షలు, వైఎస్సార్ కడపలో 2.45 లక్షలు, విశాఖపట్నంలో 2.39 లక్షల ఓట్లు తొలగింపు లిస్టులోకి వెళ్లాయి.ఈ భారీ ప్రక్రియ వెనుక అసలేం జరుగుతోంది.. వీరంతా ఎటు పోయారనే ప్రశ్న అందరిలోనూ ఆసక్తి రేపుతోంది. ఉపాధి, విద్య, వ్యాపార రీత్యా హైదరాబాద్, బెంగళూరు, చెన్నై లేదా ఇతర నగరాలకు శాశ్వతంగా వలస వెళ్లిన వారు క్షేత్రస్థాయి రీ-వెరిఫికేషన్ సమయంలో లభించకపోవడమే ఇందుకు ప్రధాన కారణమని అధికారులు చెబుతున్నారు. రాజకీయ నష్ట కోణంలో చూస్తే, ఈ ఓట్ల గల్లంతు ప్రభావం రెండు ప్రధాన పార్టీలపై పడే అవకాశం ఉంది. పట్టణ ప్రాంతాల్లో నివసిస్తూ సొంత ఊళ్లకు వచ్చి ఓటేసే మైగ్రెంట్ ఓటర్లు వైఎస్సార్‌సీపీ లేదా టీడీపీ మద్దతుదారులనే లెక్కలు పార్టీల వద్ద ఉన్నాయి. క్షేత్రస్థాయిలో తమ మద్దతుదారుల పేర్లు పొరపాటున ఈ 44 లక్షల జాబితాలో చేరాయేమోనని టీడీపీ-జనసేన-బీజేపీ కూటమితో పాటు ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ నాయకులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, ఉప ఎన్నికల వేళ ఈ ఓట్ల వ్యత్యాసం గెలుపోటములను శాసించే స్థాయిలో ఉంది.ఎన్నికల సంఘం, సీఈఓ వివేక్ యాదవ్ స్పష్టం చేసిన దాని ప్రకారం, ఇది కేవలం ముసాయిదా మాత్రమే. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు హక్కునూ నోటీసు, విచారణ లేకుండా తొలగించబోమని భరోసా ఇచ్చారు. ప్రస్తుతం ఆగస్టు నెల అంతా క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియ నడుస్తోంది. తమ పేరు పొరపాటున గల్లంతైతే ఫారమ్-6 సమర్పించి, సరైన ఆధారాలు చూపిస్తే అక్టోబర్ 3న విడుదలయ్యే తుది ఓటర్ల జాబితాలో మళ్లీ పేరు చేరుతుందని ఈసీ వెల్లడించింది. ఈ క్రమంలో క్షేత్రస్థాయిలో గ్రామీణ మరియు పట్టణ పరిధిలో బూత్ లెవెల్ ఏజెంట్లను అలర్ట్ చేసిన కూటమి, వైఎస్సార్‌సీపీ నేతలు ప్రతి నియోజకవర్గంలో రద్దయిన ఓట్ల జాబితాను రీ-వెరిఫై చేసే పనిలో పడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటూ విలువైనదే అయినందున, అసలైన ఓటర్లు తమ హక్కును కోల్పోకుండా చూసేందుకు పొలిటికల్ పార్టీలు డిజిటల్ క్యాంపెయిన్లు, డోర్-టు-డోర్ వెరిఫికేషన్లను ముమ్మరం చేశాయి.

డాక్టర్లు నాలుకను ఎందుకు పరీక్షిస్తారో తెలుసా?



మనం డాక్టర్ దగ్గరకు వెళ్ళినప్పుడు, వారు ముందుగా చేసే పని 'నాలుక చూపించమని' అడగడం. ఇది ఏదో సాధారణ పరీక్ష అని మనం అనుకుంటాం, కానీ మన నాలుక మన శరీర ఆరోగ్యానికి ఒక అద్దం వంటిది. మనకు తెలియకుండానే లోపల పెరుగుతున్న ఇన్ఫెక్షన్లు, పోషకాహార లోపాలు, చివరికి క్యాన్సర్ వంటి వ్యాధులను కూడా నాలుక రంగు మరియు ఆకృతిని బట్టి గుర్తించవచ్చు. ఆమె రోజూ ఉదయం లేవగానే అద్దంలో తన ముఖాన్ని చూసుకుంటుంది కానీ, తన నాలుకలో వస్తున్న మార్పులను గమనించలేదు. అతనికి నాలుకపై ఒక చిన్న పుండు పడింది, అది వారం గడిచినా తగ్గడం లేదు. మనం సాధారణంగా నాలుకను కేవలం రుచి చూడటానికే వాడుతాం, కానీ అది మన శరీరంలోని అనారోగ్యాలను ముందే హెచ్చరించే ఒక 'అలారం' అని మీకు తెలుసా? రంగు మారినా, పగుళ్లు వచ్చినా లేదా వింతైన పూత కనిపిస్తున్నా.. అది మీ శరీరం పంపుతున్న అత్యవసర సంకేతం కావచ్చు. ఉదయం లేవగానే నాలుకపై పల్చని తెల్లటి పొర ఉండటం సహజం. కానీ, ఆ పూత మందంగా ఉండి, బ్రష్ చేసినా పోకపోతే అది 'ఓరల్ థ్రష్' (ఫంగల్ ఇన్ఫెక్షన్) కావచ్చు. ముఖ్యంగా డయాబెటిస్ ఉన్నవారిలో లేదా రోగనిరోధక శక్తి తగ్గిన వారిలో కాండిడా అనే ఈస్ట్ పెరగడం వల్ల ఇలా జరుగుతుంది. మీ నాలుక అసాధారణంగా ఎర్రగా, ఉబ్బినట్లు కనిపిస్తే దానిని 'స్ట్రాబెర్రీ టంగ్' అంటారు. ఇది శరీరంలో విటమిన్ బి12 లేదా ఫోలిక్ యాసిడ్ లోపాన్ని సూచిస్తుంది. అలసట, చేతులు తిమ్మిర్లు రావడం వంటి లక్షణాలు కూడా దీనికి తోడైతే వెంటనే రక్త పరీక్ష చేయించుకోవడం మంచిది.సాధారణంగా నోటి పూత వారం రోజుల్లో తగ్గిపోతుంది. కానీ, నాలుకపై వచ్చిన పుండు రెండు వారాలు దాటినా తగ్గకుండా, నొప్పిగా ఉంటే అది ఓరల్ క్యాన్సర్ సంకేతం కావచ్చు. ముఖ్యంగా ధూమపానం, మద్యం సేవించే వారు ఇటువంటి మార్పుల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలి.నాలుక తన సహజ సిద్ధమైన గులాబీ రంగును కోల్పోయి పాలిపోయినట్లు కనిపిస్తే, అది శరీరంలో రక్తం తక్కువగా ఉందని (అనీమియా) చెప్పడానికి ఒక నిదర్శనం. ఐరన్ లోపం వల్ల ఎర్ర రక్త కణాలు తగ్గడం వల్ల ఇలా జరుగుతుంది.నాలుకపై లోతైన గీతలు లేదా పగుళ్లు ఉండటం సాధారణంగా ప్రమాదకరం కానప్పటికీ, అక్కడ ఆహార పదార్థాలు చేరి ఇన్ఫెక్షన్లకు దారితీయవచ్చు. అలాగే, పసుపు రంగు పూత ఉంటే అది జీర్ణక్రియ సమస్యలను లేదా నోటి పరిశుభ్రత లోపాన్ని సూచిస్తుంది.ఆధునిక వైద్యంలో ఎన్ని స్కానింగ్లు వచ్చినా, శారీరక పరీక్షలో నాలుకకు ఉండే ప్రాధాన్యత తగ్గలేదు.

మార్కెట్లోకి కల్తీ పుచ్చకాయలు...!

ప్రస్తుతం కల్తీ సమస్య ఆహార పదార్థాలన్నింటినీ ప్రభావితం చేస్తోంది. కొందరు వ్యాపారులు పుచ్చకాయలను త్వరగా పండేలా చేయడానికి, లోపలి భాగం ఎర్రగా కనిపించేలా చేయడానికి ఇంజెక్షన్లు ఉపయోగిస్తున్నారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలా కల్తీ చేసిన పుచ్చకాయలను తినడం వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని సూచిస్తున్నారు. ఈ ఏడాది ఎండలు తీవ్రంగా ఉండేట్లే ఉన్నాయి. ఇంకా ఏప్రిల్ నెల రాకముందే పగటిపూట ఉష్ణోగ్రతలు పెరిగి ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఈ వేడి నుంచి ఉపశమనం పొందేందుకు చాలా మంది మజ్జిగ, కొబ్బరి నీళ్లు, చెరుకు రసం వంటి చల్లని పానీయాలతో పాటు శరీరానికి చలువ చేసే పండ్లను ఎక్కువగా తీసుకుంటున్నారు.

వేడి నుంచి ఉపశమనం కలిగించే అలాంటి పండ్లలో పుచ్చకాయ మొదటి స్థానంలో ఉంటుంది. ఇందులో నీటి శాతం ఎక్కువగా ఉండటంతో పాటు పీచు, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం, విటమిన్ సి, విటమిన్ అ వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఈ పండును ఎంతో ఇష్టంగా తింటారు. అయితే ప్రస్తుతం కల్తీ సమస్య ఆహార పదార్థాలన్నింటినీ ప్రభావితం చేస్తోంది. కొందరు వ్యాపారులు పుచ్చకాయలను త్వరగా పండేలా చేయడానికి, లోపలి భాగం ఎర్రగా కనిపించేలా చేయడానికి ఇంజెక్షన్లు ఉపయోగిస్తున్నారని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



బాదం పప్పుల గురించి నిజాలు....



బాదం పప్పులు అనగానే మనకు గుర్తొచ్చేది సూపర్ ఫుడ్. జ్ఞాపకశక్తి పెరగాలన్నా, చర్మం మెరవాలన్నా బాదం తినాలని పెద్దలు చెబుతుంటారు. కానీ అతి సర్వత్ర వర్జయేత్ అన్నట్లు.. ఆరోగ్యానికి మంచివి కదా అని వీటిని అపరిమితంగా తీసుకుంటే మాత్రం శరీరానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

మీ శరీరంలో కొన్ని అసాధారణ మార్పులు కనిపిస్తే బాదం మీకు సరిపడటం లేదని గుర్తించాలి. జీర్ణ సమస్యలు: బాదంలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియకు మేలు చేసినప్పటికీ అధికంగా తీసుకోవడం వల్ల రివర్స్ అవుతుంది. రోజుకు పరిమితికి మించి బాదం తింటే గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం లేదా విరేచనాలు వంటి సమస్యలు తలెత్తుతాయి. అందుకే వీటిని మితంగా తీసుకోవడం శ్రేయస్కరం. కిడ్నీలో రాళ్ల ప్రమాదం: బాదంపప్పులో ఆక్సలేట్ అనే సమ్మేళనం అధికంగా ఉంటుంది. శరీరంలో ఆక్సలేట్ పరిమాణం పెరిగితే, అది మూత్రపిండాల్లో పేరుకుపోయి రాళ్లుగా మారే ప్రమాదం ఉంది. ఇప్పటికే కిడ్నీ సంబంధిత సమస్యలు ఉన్నవారు బాదానికి దూరంగా ఉండటం లేదా వైద్యుల సలహా తీసుకోవడం ఉత్తమం.బరువు పెరిగే అవకాశం: బాదంలో ఆరోగ్యకరమైన కొవ్వులు, కేలరీలు ఎక్కువగా ఉంటాయి. వీటిని స్నాక్స్‌లాగా కుప్పలు కుప్పలుగా తింటే శరీరంలో కేలరీల శాతం పెరిగి, బరువు తగ్గడానికి బదులు పెరిగే అవకాశం ఉంటుంది. బరువును అదుపులో ఉంచుకోవాలనుకునే వారు రోజుకు 5-10 పప్పులకు మించి తినకూడదు. అలెర్జీల పట్ల అప్రమత్తత: కొంతమందికి నట్స్ అంటే అలెర్జీ ఉంటుంది.

అందరికి మేలు చేసే అవకాడో వారికి చాలా డేంజర్..



మనలో చాలా మంది అవకాడోను ఎక్కువగా తింటారు. వీటిని అధికంగా తింటే ఆరోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు వెల్లడించారు. జీర్ణ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడేవారు అస్సలు తినకూడదు. మగవారిలో ఎంతో మంది అవకాడోను ఎక్కువగా తింటారు. వీటిని తినడం వలన కొందరికి ఆరోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు చేసిన పరిశోధనల్లో తేలింది. జీర్ణ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడేవారు అవకాడోను తినకపోవడమే మంచిది. తింటే కడుపు నొప్పి వచ్చే అవకాశం ఉంది. మైగ్రేన్ తలనొప్పి ఉన్నవారు అవకాడోను దూరం పెట్టాలి. ఎందుకంటే వీటిలో ఉండే 'టైరమైన్' తల నొప్పిని పెంచుతుంది. ఈ అవకాడోను తింటే బరువు ఈజీగా పెరుగుతారు. వారు మాత్రం అస్సలు తినొద్దు. సన్నగా ఉండే వాళ్ళు ఉంటే లావు అవుతారని నిపుణులు చెబుతున్నారు.

అవకాడో తిన్న తర్వాత దురదలు వస్తాయి ఇలాంటి వారు అస్సలు తినకండి. ఇంకా నోటి పుండ్లు కూడా వస్తాయి. మగవారిలో ఎంతో మంది అవకాడోను ఎక్కువగా తింటారు. వీటిని తినడం వలన కొందరికి ఆరోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు చేసిన పరిశోధనల్లో తేలింది. జీర్ణ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడేవారు అవకాడోను తినకపోవడమే మంచిది. తింటే కడుపు నొప్పి వచ్చే అవకాశం ఉంది. మైగ్రేన్ తలనొప్పి ఉన్నవారు అవకాడోను దూరం పెట్టాలి. ఎందుకంటే వీటిలో ఉండే 'టైరమైన్' తల నొప్పిని పెంచుతుంది.

'కింగ్100'కు రాక్‌స్టార్ మ్యూజిక్....



కింగ్ అక్కినేని నాగార్జున తన కెరీర్ లో ఎంతో ముఖ్యమైన అడుగును చాలా జాగ్రత్తగా వేయబోతున్నాడు. ఆయన చాలా ప్రతిష్టాత్మకంగా చేస్తోన్న 100వ సినిమా ప్రస్తుతం సెట్స్ మీద ఉంది. ఈ సినిమా నాగార్జున కెరీర్‌లో మైల్ స్టోన్ మూవీగా నిలవబోతోంది. అందుకోసం మేకర్స్ ఈ ప్రాజెక్ట్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఈ సినిమాను తమిళ యంగ్ డైరెక్టర్ రా కార్తీక్ తెరకెక్కిస్తుండగా, అన్నపూర్ణ స్టూడియోస్‌తో కలిసి మనం ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్లపై నాగార్జున స్వయంగా నిర్మిస్తున్నారు. స్రుతం నాగార్జున.. తన 100వ మూనీని ఎంతో ప్రత్యేకంగా ప్లాన్ చేస్తున్నాడు. ఈ చిత్రానికి 'కింగ్100' లేదా 'లాటరీ కింగ్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన మరో క్రేజీ అప్‌డేట్‌ను అన్నపూర్ణ స్టూడియోస్ ప్రకటించింది.భారతీయ సినిమా రంగంలో అత్యంత ప్రసిద్ధి చెందిన సంగీత దర్శకులలో ఒకరైన రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ (డీఎస్పీ) ఈ ప్రాజెక్ట్‌కు సంగీత దర్శకుడిగా అధికారికంగా చేరారు. నాగార్జున దేవిశ్రీ ప్రసాద్‌లది సక్సెస్‌ఫుల్ కాంబినేషన్. నాగార్జున 'మన్మథుడు', 'మాస్', 'కింగ్', 'కుబేర' చిత్రాలకు డీఎస్పీ అందించిన సంగీతం చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. ఇప్పుడు ఈ మైలురాయి చిత్రానికి కూడా అదే స్థాయి మ్యూజిక్‌ను సంగీతాన్ని అందిస్తారనే అంచనాలున్నాయి. ఇప్పటికే ఈ చిత్రంలో టబు కీలక పాత్రలో నటిస్తున్నట్లు ప్రకటించారు. 'నిన్నే పెళ్లాడతా', 'ఆవిడ మా ఆవిడే' వంటి క్లాసిక్ చిత్రాల తర్వాత నాగార్జున, టబు కాంబినేషన్ మరోసారి 27 ఏండ్ల తర్వాత పునరావృతం అవుతుండటంతో సినిమాపై భారీ అంచనాలున్నాయి. ఇప్పుడు డీఎస్పీ ఎంట్రీతో 'కింగ్ 100'పై అంచనాలు మరింత పెరిగాయిల

ఒటిటిలోకి రష్మిక ట్రయాంగిల్ లవ్‌స్టోరీ సినిమా



షాహిద్ కపూర్ హీరోగా, రష్మిక, కృతి సనన్ హీరోయన్లుగా నటించిన చిత్రం 'కాక్‌టెయిల్ 2'. హోమీ అదజానియా ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. ఈ ట్రయాంగిల్ లవ్‌స్టోరీ విడుదలై బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ సొంతం చేసుకుంది. తాజాగా ఈ మూవీ ఒటిటిలో సందడి చేసేందుకు సిద్ధమైంది. ప్రముఖ ఒటిటి సంస్థ నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. 2026లో విడుదలై తొలి వీకెండ్‌లో రూ. 50 కోట్లు దాటిన హిందీ సినిమాల్లో 'కాక్‌టెయిల్ 2' ఒకటిగా నిలిచింది.

'చైనా పీస్' ఇక 'సీక్రెట్ సోల్జర్'

నిహాల్ కోదాటి, సూర్య శ్రీనివాస్ హీరోలుగా అక్కి విశ్వనాధ రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న యూనిక్ స్పై డ్రామా 'చైనా పీస్'. మూన్ లైట్ డ్రీమ్స్ బ్యానర్‌పై తెరకెక్కిన ఈ చిత్రంలో కమల్ కామరాజు, రఘు బాబు, రంగస్థలం మహేశ్, శ్రీనివాస్ వడ్లమాని, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రలు పోషించారు. ఇంతకుముందు 'చైనా పీస్' పేరుతో ప్రేక్షకులకు పరిచయమైన ఈ చిత్రం, ఇప్పుడు 'సీక్రెట్ సోల్జర్' పేరుతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్‌లో థియేటర్లలో విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.



స్పైడర్‌మ్యాన్ సినిమాకు వసూళ్ల సునామీ....

టామ్ హాలెండ్, జెండయా ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'స్పైడర్ మ్యాన్: బ్రాండ్ న్యూ డే'. జులై 30న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ సినిమాకి వసూళ్లు సునామీలా వస్తున్నాయి. మొదటి వారంలోనే 900 మిలియన్ డాలర్లకు పైగా వసూళ్లు చేసినట్లు చిత్ర బృందం తెలిపింది. ఇప్పటివరకూ బాక్సాఫీస్ వద్ద 927 మిలియన్ డాలర్లు (దాదాపు రూ. 8,830 కోట్లు) వసూళ్లు చేసింది. దీంతో ప్రపంచ సినిమా చరిత్రలోనే రెండో అతి పెద్ద గ్లోబల్ ఓపెనింగ్ సాధించిన చిత్రంగా రికార్డు సృష్టించింది. సుమారు 225 మిలియన్ డాలర్లతో (సుమారు రూ. 2,100 కోట్లు) రూపొందిన ఈ సినిమా, విడుదలైన మొదటి వీకెండ్‌లోనే బడ్జెట్‌ను అధిగమించింది. ఇప్పటివరకూ బాక్సాఫీస్ వద్ద 927 మిలియన్ డాలర్లు (దాదాపు రూ. 8,830 కోట్లు) వసూళ్లు చేసింది. దీంతో ప్రపంచ సినిమా చరిత్రలోనే రెండో అతి పెద్ద గ్లోబల్ ఓపెనింగ్ సాధించిన చిత్రంగా రికార్డు సృష్టించింది. 2019లో వచ్చిన 'అవెంజర్స్ : ది ఎండ్ గేమ్' చిత్రం 1.2 బిలియన్ డాలర్లు (రూ. 11 వేల కోట్లు) వసూళ్లు చేసి ఈ సినిమా కంటే ఎక్కువ ఓపెనింగ్‌గ్ సాధించిన చిత్రంగా మొదటిస్థానంలో ఉంది.

'ఎల్లమ్మ' నుంచి అప్‌డేట్.. దేవిశ్రీ ప్రసాద్ ఫస్ట్‌లుక్ విడుదల



సంగీత దర్శకుడిగా ఎన్నో మరపురాని ఆల్బమ్స్ అందించిన దేవి శ్రీ ప్రసాద్ నేడు తన పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన హీరోగా పరిచయం అవుతున్న 'ఎల్లమ్మ' మూవీ టీం సర్‌ప్రైజ్ ఇచ్చింది. ఈ సినిమా నుంచి దేవి ఫస్ట్‌లుక్‌ని విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో ఆయన చేతిలో కిరీటం పట్టుకొని రెట్రో లుక్‌లో కనిపిస్తున్నారు. ఆయన పాత్ర పేరు 'పర్షి' అని చిత్ర యూనిట్ తెలిపింది. "ఎల్లమ్మ'.. నుంచి పర్షిని పరిచయం చేస్తున్నాం. మట్టి నుంచి పుట్టిన ఈ పాత్రను మీరెప్పటికీ గుర్తుంచుకుంటారు.

గోపిచంద్ 'భరతవర్ష' నుంచి ప్రత్యేక వీడియో...



హైదరాబాద్ : 'తొలివలపు' అనే సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి ఆ తర్వాత విలన్‌గా కెరీర్ ప్రారంభించి.. ఆ తర్వాత హీరోగా మారి ఎన్నో అద్భుతమైన సినిమాలు చేసిన నటుడు గోపిచంద్. విలక్షణమైన సినిమాలు చేయడంతో ఆయన ఎప్పుడు ముందుంటారు. అయితే గత రెండేళ్లలో గోపిచంద్ సినిమాలు రాలేదు. 2024లో ఆయన 'విశ్వం' అనే సినిమాతో ప్రేక్షకులను పలకరించారు. శ్రీనువైట్ల దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా ఊహించినంత సక్సెస్ సాధించలేకపోయింది. ప్రస్తుతం గోపిచంద్ 'భరతవర్ష' అనే సినిమాలో నటిస్తున్నారు.

తాజాగా గోపిచంద్ ఇండస్ట్రీకి వచ్చి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా 'భరతవర్ష' టీమ్ ఓ ప్రత్యేక వీడియోని విడుదల చేసింది. విలక్షణమైన సినిమాలు చేయడంతో ఆయన ఎప్పుడు ముందుంటారు. అయితే గత రెండేళ్లలో గోపిచంద్ సినిమాలు రాలేదు. 2024లో ఆయన 'విశ్వం' అనే సినిమాతో ప్రేక్షకులను పలకరించారు. శ్రీనువైట్ల దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా ఊహించినంత సక్సెస్ సాధించలేకపోయింది. ప్రస్తుతం గోపిచంద్ 'భరతవర్ష' అనే సినిమాలో నటిస్తున్నారు. తాజాగా గోపిచంద్ ఇండస్ట్రీకి వచ్చి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు.ఇండస్ట్రీకి వచ్చి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందుకు గోపిచంద్‌కు అభినందనలు తెలిపింది.

Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com